ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయాభిలాషులకు పెన్ పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
CELEBRATING 11TH YEAR ANNIVERSARY

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 90 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల శనివారం 6 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :90 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA SAT 6 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## మరోసారి విదేశీ పర్యటనకు మంత్రి నారా లోకేశ్... భారీ పెట్టుబడులే టార్గెట్

- రాష్ట్రానికి పెట్టుబడుల కోసం మంత్రి లోకేశ్ విదేశీ పర్యటన
- డిసెంబర్ 6 నుంచి 10 వరకు అమెరికా, కెనడాలో టూర్
- పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్న లోకేశ్
- కూటమి ప్రభుత్వం వచ్చాక లోకేశ్ కు ఇది రెండో అమెరికా పర్యటన

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. డిసెంబర్ 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఆయన అమెరికా, కెనడా దేశాల్లో పర్యటించనున్నారు. పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులతో సమావేశమై రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వివరించనున్నారు.పర్యటనలో భాగంగా డిసెంబర్ 6న లోకేశ్ అమెరికాలోని డల్లాస్‌లో జరిగే తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొంటారు. అనంతరం 8, 9 తేదీల్లో శాన్ ఫ్రాన్సిస్కో వేదికగా పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో భేటీ అవుతారు. 10వ తేదీన కెనడాలోని టొరంటోలో పర్యటించి అక్కడి పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి లోకేశ్ అమెరికాలో పర్యటించడం ఇది రెండోసారి.గత 18 నెలల కాలంలో పెట్టుబడుల సాధన కోసం లోకేశ్ అమెరికా, దావోస్, సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో విస్తృతంగా పర్యటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకున్న బ్రాండ్ ఇమేజ్, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూల వాతావరణాన్ని వివరించడంలో ఈ పర్యటనలు విజయం సాధించాయి. ఇటీవల విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సు (పార్టనర్‌షిప్ సమ్మిట్)కు భారీగా పెట్టుబడులు తరలిరావడంలో

వివరాలు 2లో..





## భారత్, రష్యా మధ్య 2030 వరకు వాణిజ్య విస్తరణకు ఒప్పందం

- ద్వైపాక్షిక సహకారంపై మోదీ-పుతిన్ సంయుక్త ప్రకటన...
- 2030 నాటికి 100 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం లక్ష్యం
- భారత్‌కు నిరంతరాయంగా ఇంధన సరఫరా చేస్తామని పుతిన్ హామీ
- యూరియా, షిప్పింగ్, ఆహార భద్రత రంగాల్లో కీలక అవగాహన ఒప్పందాలు
- ఇండియా నేతృత్వంలోని ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్‌లో చేరనున్న రష్యా

పెన్ పవర్ డెస్క్:భారత్, రష్యా మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న వ్యూహాత్మక బంధం మరో చారిత్రక మైలురాయిని చేరుకుంది. ఇరు దేశాల మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో

వివరాలు 2లో..



## ఒక్కోసారి ఉపాధ్యాయులను చూస్తే నాకు బాధేస్తుంది

- చిలకలూరిపేటలో పేరెంట్-టీచర్స్ మీటింగ్‌కు హాజరైన పవన్ కల్యాణ్
- ఉపాధ్యాయులు దైవసమానులని, వారిని గౌరవించాలని సూచన
- ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి
- పాఠశాలకు 25 కంప్యూటర్లతో లైబ్రరీ ఏర్పాటు చేస్తానని హామీ
- 'డొక్కా సీతమ్మ' మధ్యాహ్న భోజన పథకంతో నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్న పవన్

పెన్ పవర్ డెస్క్:"ఉపాధ్యాయులను చూస్తే ఒక్కోసారి నాకు బాధేస్తుంది. ఇంట్లో ఇద్దరు బిడ్డలుంటేనే, వారిని స్కూలుకు పంపితే కాసేపు ప్రశాంతంగా ఉంటుందని తల్లిదండ్రులు అనుకుంటారు. అలాంటిది, ఒకే గదిలో అంతమంది పిల్లల అల్లరిని భరిస్తూ,

వివరాలు 2లో..

# ప్రైవేట్ కంటే ప్రభుత్వ స్కూళ్లల్లోని టీచర్లే బెస్ట్

- ప్రభుత్వ బడుల్లో 18 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉన్నారని వెల్లడి
- విదేశీ విద్య కోసం 'కలలకు రెక్కలు' పథకం కింద పావలా వడ్డీకే రుణాలు
- మూడేళ్లలో ఏపీ విద్యారంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని హామీ
- విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు ఇన్నోవేటర్స్ సమ్మిట్



పెన్ పవర్ డెస్క్:ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులపై ఉపాధ్యాయులు ఎక్కువ శ్రద్ధ చూపే అవకాశం ఉందని, ప్రభుత్వ టీచర్లే ఉత్తమమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి మెరుగ్గా ఉందని, ప్రతి 18 మంది విద్యార్థులకు ఒక టీచర్ అందుబాటులో ఉండగా, ప్రైవేట్ పాఠశాలల్లో 25 మందికి ఒకరే ఉన్నారని ఆయన గణాంకాలతో సహ వివరించారు. పార్వతీపురం మన్యం జిల్లా, భామినిలోని ఏపీ మోడల్ హైస్కూల్‌లో నిర్వహించిన "మెగా పేరెంట్ టీచర్ మీటింగ్-3.0" కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, రాష్ట్ర విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "గత ప్రభుత్వం ఉపాధ్యా యులను అవమానించింది, మద్యం షాపుల వద్ద డ్యూటీలు వేసింది. కానీ మా ప్రభుత్వం టీచర్లకు గౌరవం ఇస్తుంది. మెగా డీఎస్సీ ద్వారా వేలాది ఉపాధ్యాయులను నియమించాం. పారదర్శకంగా బదిలీలు చేపట్టాం. టీచర్లను గౌరవించే బాధ్యత మాది, పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులది," అని స్పష్టం చేశారు.

వివరాలు 2లో..

## కాలపరీక్షకు నిలిచిన స్నేహం: ప్రధాని మోదీ



ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఇరు దేశాల సంబంధాలు అనేక చారిత్రక మైలురాళ్లను చేరుకుంటున్న తరుణంలో అధ్యక్షుడు పుతిన్ పర్యటన జరగడం సంతోషంగా ఉందన్నారు. "గత పదేళ్లలో ప్రపంచం ఎన్నో ఒడిదొడుకులను

వివరాలు 2లో..

## గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి

- ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ
- 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు హాజరుకావాలని ఆహ్వానం
- డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో సదస్సు నిర్వహణ
- దావోస్ సమ్మిట్ తరహాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడి



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు హాజరుకావాల్సిందిగా చంద్రబాబును ఆయన ఆహ్వానించారు. శుక్రవారం అమరావతిలోని ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ వేదికగా ఈ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఈ సదస్సును ప్రపంచ ప్రఖ్యాత దావోస్ సదస్సు తరహాలో నిర్వహిస్తున్నామని చంద్రబాబుకు వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా పలు ప్రముఖ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు,

వివరాలు 2లో..



## పాన్ మసాలాపై కొత్త సెస్సు.. బిల్లుకు లోక్ సభ ఆమోదం


- పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు
- జాతీయ భద్రత, ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఉపయోగించాలని నిర్ణయం
- సెస్సును రాష్ట్రాలతో కలిసి పంచుకుంటామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు విధిస్తూ, తద్వారా వచ్చే నిధులను జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి వినియోగించాలని ప్రతిపాదించే 'హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్సు బిల్లు-2025'ను లోక్‌సభ శుక్రవారం ఆమోదించింది. పాన్ మసాలా కంపెనీలపై

వివరాలు 2లో..

## దేవాలయాల సంపద దేవుడిదే.. బ్యాంకులకు వాడొద్దు

### సుప్రీంకోర్టు సంచలన తీర్పు



- గుడి డబ్బును సహకార బ్యాంకుల కోసం వాడరాదని ఆదేశం
- కేరళ హైకోర్టు తీర్పును సమర్థించిన సర్వోన్నత న్యాయస్థానం
- ప్రజల నమ్మకాన్ని బ్యాంకులు చూరగొనాలని జస్టిస్ సూర్యకాంత్ హితవు

పెన్ పవర్ డెస్క్:దేవాలయాల ఆస్తులు, సంపదకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం ఒక సంచలన తీర్పు వెలువరించింది. ఆలయాల సంపద దేవుడికే చెందుతుందని, దాన్ని సహకార బ్యాంకుల మనుగడ కోసం వినియోగించరాదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ విషయంలో కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ ఈ ఆదేశాలు జారీ చేసింది.దేవాలయానికి చెందిన డిపాజిట్లను


వివరాలు 2లో..

## నాన్న నా పీటీఎంకు ఎప్పుడూ రాలేదు... కానీ మీరు అదృష్టవంతులు

- మెగా పీటీఎం వేదికగా విద్యారంగంపై లోకేశ్ కీలక వ్యాఖ్యలు
- ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు తల్లి త్యాగాన్ని గుర్తు చేసిన లోకేశ్
- పాఠశాలల నుంచి రాజకీయాలను పూర్తిగా దూరం చేశామని స్పష్టీకరణ
- విద్యా సంస్కరణల కోసం పవన్ కల్యాణ్ సలహాలు తీసుకుంటున్నామన్న మంత్రి

పెన్ పవర్ డెస్క్:"మిమ్మల్ని చూస్తుంటే నా పాఠశాల రోజులు గుర్తొస్తున్నాయి. మాది క్లాసులో అల్లరి బ్యాచ్. మా టీచర్ ఎప్పుడూ అమ్మకు ఫిర్యాదు చేసేవారు. మా నాన్న నా పేరెంట్-టీచర్ మీటింగ్‌కు (పీటీఎం) ఎప్పుడూ రాలేదు. కానీ, ఈ రోజు మీ పీటీఎంకు ఏకంగా ముఖ్యమంత్రే వచ్చారు. ఈ విషయంలో మీరంతా చాలా అదృష్టవంతులు" అని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి,

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# పవన్ ప్లాన్ మార్చినట్లుందిగా?

జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కూటమి ప్రభుత్వంలో పదవులను యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలన్న లక్ష్యంతో ఆయన ఉన్నట్లు కనపడుతుంది. ఈసారి గతం కంటే ఎక్కువ స్థానాల్లో పోటీ చేయడానికి ఆయన సన్నద్ధమవుతున్నారు. అందుకే వరసగా జిల్లాల పర్యటనలు చేస్తున్నారు. తనకున్న ఇమేజ్ తో పాటు పార్టీ బలగాన్ని కూడా పెంచుకుంటే నియోజకవర్గాలను వీలయినన్ని ఎక్కువ సంఖ్యలో తీసుకుని ప్రభుత్వంలో బలంగా మారేందుకు పవన్ ప్రయత్నిస్తున్నారని ఆయన వ్యవహారశైలితో కనపడుతుంది.

**తన పని తాను చేసుకుంటూ పోతూనే...**

మౌనంగా ఉంటూ తన పని తాను చేసుకుంటూ పోతూనే ఉప ముఖ్యమంత్రిగా జిల్లాలతో పాటు జనసేనకు పట్టున్న ప్రాంతాల్లో ఈసారి ఖచ్చితంగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉన్నప్పటికీ ఇప్పటి నుంచి మొదలు పెడితే కానీ అప్పటికి అభ్యర్థులను ఖరారు చేయడంతో పాటు నమ్మకమైన నేతలు, క్యాడర్ మెచ్చిన లీడర్లు దొరకరు. అందుకోసం పవన్ కల్యాణ్ నియోజకవర్గాల వారీగా నివేదికలను తెప్పించుకుని తనకు సమయం దొరికినప్పుడల్లా వాటిని అధ్యయనం చేస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలు మాత్రమే కాకుండా కోస్తా జిల్లాలు, రాయలసీమలోని చిత్తూరు జిల్లాలోనూ పాగా వేయాలని చూస్తున్నారు.

**విభేదాల పరిష్కారానికి...**

అందుకు అవసరమైన యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని నిర్ణయించారు. అందుకే ముందుగా పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలకు చెక్ పెట్టే ప్రయత్నంలో ఉన్నారు. ఇందుకోసం విభేదాలను పరిష్కరించడానికి పదకొండు మందితో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వారే విభేదాలను పరిష్కరించుకుని ఆ నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయాలని చూస్తున్నారు. ప్రభుత్వంపై ఏమాత్రం వ్యతిరేకత ఉన్నా అది ప్రధాన పక్షమైన టీడీపీపై పడుతుందని, జనసేనపై తక్కువ ప్రభావం చూపుతుందని ఆయన అంచనా వేస్తున్నట్లుంది. అందుకే ఏ విషయంలోనూ పెద్దగా స్పందించకుండా తన శాఖల విషయంలోనే ఆయన ఎక్కువగా స్పందిస్తున్నారు. మరొకవైపు పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. మరి 2029 ఎన్నికల నాటికి పవన్ వ్యూహం ఏ మేరకు పనిచేస్తుందన్నది చూడాలి.

# ఒక్కోసారి ఉపాధ్యాయులను చూస్తే నాకు బాధేస్తుంది

- మొదటి పేజీ తరువాయి

వారిని క్రమశిక్షణలో పెడుతూ పాఠాలు చెప్పాలంటే ఉపాధ్యాయులు ఎంత అలసిపోతారో ఆలోచించండి" అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విద్యార్థులు తమ గురువుల కష్టాన్ని అర్థం చేసుకోవాలని, వారి పట్ల గౌరవంగా మెలగాలని సూచించారు.
పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని శ్రీ శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్ – టీచర్స్ మీటింగ్ (ఆత్మీయ సమావేశం)లో పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఉపాధ్యాయులు కొన్నిసార్లు విసుక్కుంటారు, అవసరమైతే చిన్న దెబ్బ వేస్తారు. మనం వారి చేత దెబ్బ కొట్టించుకోకుండా వినయంగా ఉంటే, వాళ్ళకి సగం బరువు తగ్గించినవాళ్లం అవుతాం. జీవితంలో ఉన్నత స్థానానికి రావాలంటే గురువుల దీవెనలు ఎంతో అవసరం" అని విద్యార్థులకు హితవు పలికారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయులదే కీలక స్థానమని, అలాంటి గురువులు దైవసమానులని కొనియాడారు. ఆడపిల్లలను కొంతవరకే చదివించి పెళ్లి చేసేయాలనే ఆలోచనను తల్లిదండ్రులు వీడాలని సూచించారు. జుబేదా, రిహానా వంటి చిన్నారుల మేధస్సు దేశానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించాలని కోరారు.
శారీరక దారుఢ్యానికి వ్యాయామం ఎంత అవసరమో, మానసిక దారుఢ్యానికి పుస్తకాలు చదవడం కూడా అంతే ముఖ్యమని పవన్ కల్యాణ్ నొక్కిచెప్పారు. Books are the training weights for your mind ఒక లక్షమంది మెదళ్లను కదిలించే శక్తి చదువుకు ఉంది" అని వ్యాఖ్యానించారు. ఇటీవల పిఠాపురం స్కూల్‌లో ఇద్దరు విద్యార్థుల మధ్య జరిగిన
చిన్న గొడవను కొందరు రాజకీయ లబ్ధి కోసం కుల గొడవగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని, అందుకే పిల్లల విషయంలో తల్లిదండ్రుల ప్రమేయం చాలా అవసరమని స్పష్టం చేశారు. ఆడపిల్లలకు చదువుతో పాటు ఆత్మరక్షణ విద్యలు కూడా అవసరమని, మార్షల్ ఆర్ట్స్ నేర్పిస్తున్న ఉపాధ్యాయురాలు గౌస్యను ప్రత్యేకంగా అభినందించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, బలవర్ధకమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. అంతేకాదు, పాఠశాలకు గది నిండా పుస్తకాలు, 25 కంప్యూటర్లతో ఒక లైబ్రరీని ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ప్రైవేట్ కంటే ప్రభుత్వ స్కూళ్లల్లోని టీచర్లే బెస్ట్

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని అందరూ కోరుకునే పరిస్థితిని తీసుకొస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**'కలలకు రెక్కలు'.. విదేశీ విద్యకు భరోసా**

రాష్ట్రంలోని విద్యార్థులు ఉన్నత, విదేశీ విద్యకు దూరమవ్వకూడదనే లక్ష్యంతో 'కలలకు రెక్కలు' అనే సరికొత్త పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ పథకం కింద విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు అయ్యే ఖర్చు మొత్తాన్ని పావలా వడ్డీకే రుణంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఉన్నత చదువుల కోసం విద్యార్థులు తమ ఆశయాలను చంపుకోవాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాబోయే మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్ విద్యా విధానానికి దేశంలోనే ప్రథమ స్థానం దక్కేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా, విద్యాశాఖను సమర్థంగా నిర్వహిస్తున్నారంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను చంద్రబాబు అభినందించారు.

**ఆవిష్కరణలకు పెద్దపీట.. ఇన్నోవేటర్స్ సమ్మిట్**

విద్యార్థుల్లో సృజనాత్మకతను, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు వచ్చే ఏడాది జనవరిలో "స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్" నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. ఏడో తరగతి నుంచే విద్యార్థులను వినూత్నంగా ఆలోచించేలా తీర్చిదిద్దుతామని, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో వారి ప్రతిభను గుర్తించి పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యే అవకాశం కల్పిస్తామని చెప్పారు.
భామిని మోడల్ స్కూల్‌లోని ల్యాబ్స్‌ను పరిశీలించిన ఆయన, 'క్లిక్కర్ టూల్' ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసే విధానాన్ని ప్రశంసించారు. 'స్కై, మౌంటెన్, స్టీమ్'గా విద్యార్థులను వర్గీకరించి, వారి బలాబలాలకు అనుగుణంగా బోధన చేయడం మంచి ఫలితాలనిస్తుందన్నారు.

**విలువలతో కూడిన విద్య.. సంపూర్ణ వికాసం**

చదువుతో పాటు విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం తెలిపారు. ఇందులో భాగంగానే చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలను విద్యార్థులకు అందిస్తున్నామని చెప్పారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం కోసం 'డొక్కా సీతమ్మ' పథకాన్ని, రాజకీయ రంగులు లేని స్టూడెంట్ కిట్లను అందిస్తున్నామని గుర్తుచేశారు. శనివారం 'నో బ్యాగ్ డే' వంటి కార్యక్రమాలతో విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుకునే వాతావరణం కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, స్థానిక ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం సీఎం, మంత్రి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

# నాన్న నా పీటీఎంకు ఎప్పుడూ రాలేదు... కానీ మీరు అదృష్టవంతులు

- మొదటి పేజీ తరువాయి

ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ భావోద్వేగంగా అన్నారు. ఎంత పని ఒత్తిడి ఉన్నా తాను తన కుమారుడు దేవాన్ష్ పీటీఎంకు తప్పకుండా వెళతానని తెలిపారు. తన తండ్రి, ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గంలోని భామిని ఏపీ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన 'మెగా పీటీఎం 4.0' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

**ఆయన తల్లి త్యాగం మరువలేనిది**

చదువు విలువను, తల్లిదండ్రుల త్యాగాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా మంత్రి లోకేశ్ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితంలోని ఒక ముఖ్య ఘట్టాన్ని వివరించారు.
"ఒకప్పుడు మన దేశాన్ని బ్రిటిష్ వారు పాలిస్తున్న రోజుల్లో, సుబ్బమ్మ అనే తల్లి తన కొడుకుని ఎంతో కష్టపడి చదివించింది. ఒకసారి కొడుకు ఫీజు కోసం మూడు రూపాయలు కట్టాల్సి రాగా, ఆమె వద్ద డబ్బులు లేవు. తన పుట్టింటి వారు ఇచ్చిన పట్టుచీరను తాకట్టు పెట్టి ఆ ఫీజు కట్టింది. తల్లి పడిన ఆ కష్టాన్ని చూసిన కొడుకు పట్టుదలతో చదివి బారిస్టర్ అయ్యారు. పత్రికా సంపాదకుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా బ్రిటిష్ వారిని ఎదిరించి నిలిచారు. స్వాతంత్ర్యం వచ్చాక సమైక్య ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయనే మన టంగుటూరి ప్రకాశం పంతులు గారు. తల్లిదండ్రుల త్యాగాల వల్లే మనం ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నామని, వారి కలలను నిజం చేయాల్సిన బాధ్యత మీపై ఉందని" లోకేశ్ విద్యార్థులకు హితవు పలికారు.

**పాఠశాలల్లో రాజకీయాలకు ఫుల్ స్టాప్**

విద్యావ్యవస్థను రాజకీయాలకు అతీతంగా తీర్చిదిద్దుతున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. "పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదన్నది మా ప్రభుత్వ విధానం. అందుకే ఇప్పుడు ఏ పాఠశాలలోనూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి లేదా నా ఫొటోలు కనిపించవు. పాఠశాల భవనాలకు పార్టీ రంగులు లేవు, రాజకీయ కార్యక్రమాలు లేవు. విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పేరుతో స్టూడెంట్ కిట్స్, డొక్కా సీతమ్మ గారి పేరుతో సన్న బియ్యంతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం" అని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని, వన్ క్లాస్ – వన్ టీచర్ విధానం, క్లిక్కర్ టెక్నాలజీ, పారదర్శక ఉపాధ్యాయ బదిలీలు, పాఠశాలలకు స్టార్ రేటింగ్స్ వంటివి అమలు చేస్తున్నామని తెలిపారు.

**పవనన్న సలహాలు ఇస్తున్నారు** విద్యావ్యవస్థలో సంస్కరణల కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిరంతరం సలహాలు, సూచనలు ఇస్తున్నారని లోకేశ్ తెలిపారు. "పవనన్నతో స్కూళ్ల స్థితిగతులపై చర్చిస్తున్నాం. మేమంతా ఒక టీమ్‌గా పనిచేస్తున్నాం. మేం యువకులం, ఉత్సాహవంతులం. మేం మిసైల్స్ అయితే, మాకు ముఖ్యమంత్రి చంద్రబాబు గారు జీపీఎస్ లాంటి వారు. ఆయన మాకు దిశానిర్దేశం చేస్తారు" అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, క్వాలిఫైడ్ టీచర్లు, ఉచిత పుస్తకాలు, యూనిఫాంలతో పాటు ఆటలు, యోగా వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఏపీ ప్రజలు గర్వపడేలా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు కోన శశిధర్, విజయరామరాజు, బి.శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత్, రష్యా మధ్య 2030 వరకు వాణిజ్య విస్తరణకు ఒప్పందం

- మొదటి పేజీ తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శుక్రవారం కీలక ఒప్పందాలపై ఏకాభిప్రాయానికి వచ్చారు. 2030 వరకు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని విస్తరించేందుకు ఉద్దేశించిన ఒక సమగ్ర ఆర్థిక సహకార కార్యక్రమానికి ఇరువురు నేతలు ఆమోదం తెలిపారు. ఈ చారిత్రక భేటీ అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియా సమావేశంలో మాట్లాడారు.

**అంబరాన్నంటే లక్ష్యాలు... కొత్త శిఖరాలకు వాణిజ్యం**

ఈ సమావేశంలో ఇరు దేశాలు అత్యంత ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించుకున్నాయి. 2025 నాటికి పరస్పర పెట్టుబడులను 50 బిలియన్ డాలర్లకు, 2030 నాటికి వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా యురేషియన్ ఎకనామిక్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని వీలైనంత త్వరగా ముగించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళిక, భారత్-రష్యా మధ్య వాణిజ్య సంబంధాలకు ఒక స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**ఇంధనం నుంచి ఎరువుల వరకు... ఒప్పందాల వెల్లువ**

ఈ సమావేశంలో ఇరు దేశాల నేతల సమక్షంలో పలు కీలక రంగాల్లో అవగాహన ఒప్పందాలు జరిగాయి. ముఖ్యంగా, అభివృద్ధి చెందుతున్న భారత ఆర్థిక వ్యవస్థకు నిరంతరాయంగా ఇంధనాన్ని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అధ్యక్షుడు పుతిన్ హామీ ఇచ్చారు. ఇది భారతదేశ ఇంధన భద్రతకు ఎంతో కీలకమైన భరోసా. అదేవిధంగా, ఎరువుల రంగంలో ఒక పెద్ద ముందడుగు పడింది. రష్యాకు చెందిన ప్రముఖ సంస్థ 'యురాల్‌కెమ్' తో భారతీయ కంపెనీలు కలిసి రష్యాలో ఒక యూరియా ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇది ద్వైపాక్షిక పారిశ్రామిక సహకారంలో ఒక ముఖ్యమైన పరిణామం. దీనివల్ల భారత రైతాంగానికి ఎరువుల సరఫరా మెరుగుపడనుంది.
వీటితో పాటు ఆహార భద్రత, నౌకాయాన శిక్షణ, వైద్య శాస్త్రాలు, వినియోగదారుల రక్షణ, పోర్టులు, షిప్పింగ్ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకునేందుకు కూడా ఒప్పందాలు జరిగాయి. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (%ఖీూూ×%), రష్యాకు చెందిన వినియోగదారుల రక్షణ సంస్థ మధ్య కుదిరిన ఒప్పందం ఇరు దేశాల మధ్య ఆహార ఉత్పత్తుల వాణిజ్యానికి మరింత ఊతమిస్తుంది.

# మరోసారి విదేశీ పర్యటనకు మంత్రి నారా లోకేశ్... భారీ పెట్టుబడులే టార్గెట్

- మొదటి పేజీ తరువాయి

ఈ పర్యటనలు కీలక పాత్ర పోషించాయని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో లోకేశ్ అమెరికాలో పర్యటించడం ద్వారా గూగుల్ ను రాష్ట్రానికి రప్పించగలిగారు. ఈసారి కూడా లోకేశ్ భారీ పెట్టుబడులు సాధించుకువస్తారని కూటమి ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.

# గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి

- మొదటి పేజీ తరువాయి

వివిధ రంగాలకు చెందిన నిపుణులు హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున అధికారికంగా ఆహ్వానాన్ని అందించిన కోమటిరెడ్డి, సమ్మిట్ ప్రాధాన్యతను ముఖ్యమంత్రికి తెలియజేశారు.

# దేవాలయాల సంపద దేవుడిదే.. బ్యాంకులకు వాడొద్దు

- మొదటి పేజీ తరువాయి

తిరిగి చెల్లించాలని కేరళ హైకోర్టు ఆదేశించడాన్ని సవాలు చేస్తూ అక్కడి సహకార బ్యాంకులు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా కేరళ హైకోర్టు తీర్పులో ఎలాంటి పొరపాటు లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "సహకార బ్యాంకులను కాపాడటానికి గుడి డబ్బును ఉపయోగిస్తారా? దేవుడి డబ్బు కేవలం ఆలయ ప్రయోజనాల కోసమే వాడాలి. అది బ్యాంకులకు ఆదాయ మార్గం కాకూడదు" అని ఆయన అన్నారు. కస్టమర్ల నుంచి డిపాజిట్లు రాబట్టుకోలేకపోవడం అనేది సహకార బ్యాంకుల సమస్య... అందుకు దేవుడి సొమ్మును వాడటం సరికాదని హితవు పలికారు. ప్రజల నుంచి నమ్మకాన్ని పొందడంలో బ్యాంకులు విఫలమైతే అది వాటి సమస్యేనని పేర్కొంటూ, సహకార బ్యాంకుల పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. దేవాలయాల డిపాజిట్లను తిరిగి ఇవ్వాల్సిందేనని స్పష్టం చేస్తూ కేరళ హైకోర్టు తీర్పును సమర్థించింది.

# కాలపరీక్షకు నిలిచిన స్నేహం: ప్రధాని మోదీ

- మొదటి పేజీ తరువాయి

చూసింది. ఈ గందరగోళం మధ్య కూడా భారత్-రష్యా స్నేహం కాలపరీక్షకు నిలిచింది. దాదాపు 25 ఏళ్ల క్రితం, అధ్యక్షుడు పుతిన్ మన వ్యూహాత్మక భాగస్వామ్యానికి పునాది వేశారు" అని మోదీ గుర్తుచేశారు. అంతర్జాతీయంగానూ సహకారాన్ని విస్తరిస్తూ, భారత్ నేతృత్వంలో ఏర్పాటైన 'ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్' ఫ్రేమ్‌వర్క్ ఒప్పందంలో చేరేందుకు రష్యా అంగీకరించింది. ఇది పర్యావరణ పరిరక్షణలో ఇరు దేశాల ఉమ్మడి నిబద్ధతకు నిదర్శనం. మొత్తంగా ఈ భేటీ, కేవలం రక్షణ, ఇంధనం వంటి సంప్రదాయ రంగాలకే పరిమితం కాకుండా, ఆర్థిక, పారిశ్రామిక, పర్యావరణ రంగాల్లోనూ భారత్-రష్యా బంధాన్ని కొత్త శిఖరాలకు చేర్చేందుకు బలమైన పునాది వేసింది.

# పాన్ మసాలాపై కొత్త సెస్సు.. బిల్లుకు లోక్ సభ ఆమోదం

- మొదటి పేజీ తరువాయి

సెస్సును ప్రతిపాదిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ప్రజారోగ్యం రాష్ట్రాల పరిధిలోని అంశం కాబట్టి, సెస్సు ద్వారా వచ్చే నిధులను రాష్ట్రాలతో పంచుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఈ సెస్సు ద్వారా సమకూరిన నిధులను జాతీయ భద్రత, ప్రజారోగ్యానికి వినియోగించనున్నట్లు తెలిపారు. పార్లమెంటు దిగువ సభలో ఈ బిల్లును మూజువాణి ఓటు ద్వారా ఆమోదించారు. పాన్ మసాలా, ఈ తరహా ఉత్పత్తులను తయారు చేసే యూనిట్లకు ఈ సెస్సు వర్తిస్తుంది. జాతీయ ఆరోగ్యం, జాతీయ భద్రత వంటి అంశాలకు ఈ నిధులను వినియోగిస్తామని ఆర్థిక మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం పాన్ మసాలాపై జీఎస్టీ గరిష్ఠ శ్లాబు అయిన 40 శాతం విధిస్తున్నట్లు ఆమె తెలిపారు.
ఈ సెస్సు వల్ల జీఎస్టీ రాబడిపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. తయారీ సామర్థ్యం ఆధారంగా ఈ సెస్సును విధిస్తామని పేర్కొన్నారు. 2010-14 మధ్య సెస్సుల రూపంలో ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం 7 శాతంగా ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆ మొత్తం 6.1 శాతానికి తగ్గినట్లు ఆమె వెల్లడించారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం.



భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్,5:భట్టిప్రోలు మండలంలోనీ పలు ప్రాంతాలలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని రేపల్లె డిప్యూటీ ఈఈ ఓ ఎస్ డి. డి శ్యామ సుధాకర్ బాబు శుక్రవారం తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూశనివారం ఉదయం గం 08:00 ల నుండి మధ్యాహ్నం గం 02: 00 ల వరకు పెదపులివర్రు సబ్ స్టేషన్ నందు గల 11కేవీ పెదపులివరు రూరల్ ఫీడర్ మరియు,భట్టిప్రోలు సబ్ స్టేషన్ పరిధిలో 11కేవీ వెల్లటూరు ఫీడర్ నందు మరమ్మత్తుల కారణంగా వెల్లటూరు మరియు తూర్పు పాలెం,కన్నెగంటి వారి పాలెం మరియు పెదపులివర్రు గ్రామ పరిధిలో విద్యుత్తు సరఫరా కు అంతరాయం ఏర్పడుతుందన్నారు.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా మనవి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# రాష్ట్ర ప్రగతికి శ్రమిస్తున్న అభినవ కృష్ణార్జునులు చంద్రబాబు.. పవన్ కల్యాణ్

**మెగా పీటీఎంలో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి.**

**ఉపాధ్యాయులు.. తల్లిదండ్రులు.. విద్యార్థులు, ఉన్నతాధికారులతో కలిసి పాఠశాలలోనే భోజనం చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 05 :చిలకలూరిపేట: కోట్లాది అభిమానుల గుండె గుడిలో కొలువైన కథానాయకుడు, క్రమశిక్షణ, రుజువర్తన, అంకితభావం కలగలసిన ఆత్మీయుడు, రాజకీయ నాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అని, ఆత్మగౌరవం.. ఆత్మవిశ్వాసం... ఆత్మీయత..అభిమానాల కలబోత ..అహంకారం ఏమాత్రం లేని వ్యక్తిత్వం ఆయన సొంతమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఇప్పుడు విద్యాభ్యాసం పూర్తిచేసుకునే ప్రతి విద్యార్థికి భవిష్యత్ లో వారికోసం ఉద్యోగాలు ఎదురుచూసేలా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివ ృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిరంతరం శ్రమిస్తున్నారని, వారికి మోదీ సహాయసహాకారాలు ఉండటం రాష్ట్రప్రజల అద ృష్టమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. శుక్రవారం చిలకలూరిపేట పట్టణంలోని శ్రీ శారదా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పీటీఎం 3.0 (ఉపాధ్యాయులు.. తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం) లో ప్రత్తిపాటిమాట్లాడారు. మెగాపీటీఎం 1.0 డిసెంబర్ 7, 2024న జరిగిందని, 2.0 జూలై 05, 2025న నిర్వహించుకున్నామని, ఇప్పుడు జరుపుకుంటున్న 3.0 విద్యావ్యవస్థలో సరికొత్త మార్పులు తీసుకురానుందని ప్రత్తిపాటిచెప్పారు. ఈ పీటీఎం కార్యక్రమం గిన్నిస్ రికార్డుల్లో చోటు దక్కించుకోవడం విద్యాశాఖ మంత్రి లోకేశ్ పనితీరుకు నిదర్శనమన్నారు. పవన్ కల్యాణ్ రాకకోసం చిలకలూరిపేట ప్రజానీకం ఎప్పటినుంచో ఆసక్తిగా ఎదురు చూస్తోందని, ఆయన రాకతో ప్రజల కలలు నెరవేరాయన్నారు. బాపూ జీ కలలుగన్న గ్రామస్వరాజ్య సాధనలో భాగంగా రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి పవన్ కల్యాణ్ విశేష క ృషి చేస్తున్నారని, పల్లెపండుగ కార్యక్రమంతో ప్రభుత్వ సేవలు, పథకాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన మహానాయకుడు పవన్ కల్యాణ్ అని ప్రత్తిపాటి చెప్పారు. స్వరా?ంధ్ర సాధనకోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ కల్యాణ్ కుడిభుజంలా అండగా నిలుస్తున్నారని, వారిద్దరూ రాష్ట్ర ప్రగతికి శ్రమిస్తున్న అభినవ క ృషా?ర్జునులని ప్రత్తిపాటి కొనియాడారు పీటీఎంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్ని లోకేశ్ విద్యారంగ ప్రగతిలో భాగస్వాముల్ని చేశారువిద్యావ్యవస్థలో గొప్ప సంస్కరణలు ప్రవేశపెట్టడం ద్వారా మంత్రి లోకేశ్.. గత పాలకుల నిర్లక్ష్యం..విధ్వంసానికి గురై భ్రష్టుపట్టిపోయిన రాష్ట్ర విద్యారంగాన్ని చక్కదిద్ది పూర్వవైభవం తీసుకొచ్చా రని ప్రత్తిపాటి చెప్పారు. నేటి విద్యార్థులు రేపు ఉన్నత స్థానాల్లో నిలిచేలా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రైవేట్ పాఠశాలలు తీసిపోని విధంగా విద్యాభ్యాసం అందేలా చేశారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో విద్యావ్యవస్థపై గొప్ప నమ్మకం కలిగించి, విద్యారంగ ప్రగతిలో వారిని భాగస్వామ్యుల్ని చేశారన్నారు. తల్లిదండ్రుల కలలు నిజం చేసేలా .. తమ బిడ్డల భవిష్యత్ పై వారు ఆందోళన చెందకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. మంత్రి లోకేశ్ లకే దక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో విద్యారంగంతో పాటు.. రాష్ట్రంలోని అన్ని రంగాలు దేశం గర్వించే స్థాయిలో వ ృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్ ల నాయకత్వం ఏపీకి ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు తమ విద్యాభ్యాసం పూర్తిచేసుకునే నాటికి వారికోసం ఉద్యోగాలే ఎదురు చూసే పరిస్థితి కూటమిప్రభుత్వం వల్లే ఉంటుందన్నారు.ఐఏఎస్ క ృష? తేజ నియోజకవర్గ అభివ ృద్ధికి సహకరిస్తున్నారు..పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఎం.క ృష?తేజ ఈ ప్రాంతవాసేనని, ఆయన సాధారణ పాఠశాలలో చదివి ఐఏఎస్ అవ్వడం నిజంగా చిలకలూరిపేట ప్రజలకు గర్వకారణమని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. క ృష?తేజ పూర్వీకులు వందలకోట్ల ఆస్తుల్ని ప్రజలకోసం ఉదారంగా త్యాగం చేశారని, అలాంటి గొప్ప కుటుంబం నుంచి వచ్చిన అధికారి.. నియోజకవర్గ అభివ ృద్ధికి తగిన సహాయసహకారాలు అందిస్తున్నారని ప్రత్తిపాటి కొనియాడారు. ఈ నియోజకవర్గం నుంచి భాస్కరుడు, ముద్దనపల్లి సాంబశివరావు, క ృష?తేజ లు ఐఏఎస్ లు సాధించడం.. మాకెంతో గర్వకారణమన్నారు. పవన్ కల్యాణ్ సినిమాచూసి, ఆయనతో సినిమా చేయాలని నిర?యించుకున్నారాజకీయాల్లోకి రాకముందు పవన్ కల్యాణ్ అభిమానిగా 1998లో సుస్వాగతం సినిమా ప్రివ్యూ షో చూసిన తాను.. ఆ ఉత్సాహంతో నిర్మాతగా పవన్ తో సినిమా తీయాలని భావించి వెళ్లి ఆయన్ని కలిసినట్టు ప్రత్తిపాటి చెప్పారు. దర్శకుడు భీమినేని శ్రీనివాసరావు, తాను వెళ్లి పవన్ కలిసి మా ఆలోచన చెప్పిన వెంటనే ఆయన ఓకే అన్నారని..ఈ విషయం ఇప్పటివరకు చిలకలూరిపేట వాసులకు కూడా తెలియదని ప్రత్తిపాటి తెలిపారు. గ్రంథాలయం.. 25 కంప్యూటర్లు అందిస్తానన్న పవన్ గొప్ప మనసుకు ప్రత్యేక ధన్యవాదాలుఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ చిన్నారుల భవిష్యత్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని. పిల్లల్లోని బెరుకు, ఆందోళన తొలగిపోయి.. వారు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ప్రేమగా, స్నేహంతో మెలగాలన్న ఆలోచనతోనే మంత్రి లోకేశ్ పీటీఎం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి చెప్పారు. గత ప్రభుత్వంలో ఏనాడైనా ఇలాంటి కార్యక్రమం జరిగిందా అని ప్రత్తిపాటి విద్యార్థుల్ని.. తల్లిదండ్రుల్ని ఈ సందరరేగా ప్రశ్నించారు. ఇలాంటి ఆలోచన గతపాలకులు చేయలేదని, వారికి అసలు అలాంటి పరిణితే లేదన్నారు. తమ పిల్లల భవిష్యత్ ఎలా ఉండనుందో తల్లిదండ్రులు పాఠశాల విద్యాభ్యాసంలోనే వారిపై ద ృష్టి పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. పాఠశాల అభివ ృద్ధికి అవసరమైన వాటిని పవన్ కల్యాణ్ కు తెలియచేశానన్న ప్రత్తిపాటి.. పిల్లలకోసం మంచి గ్రంథాలయం.. 25 కంప్యూటర్లు అందచేస్తానన్న ఆయన గొప్ప మనసుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు చెప్పారు. ఉపముఖ్యమంత్రి సూచించిన విధంగా ప్రభుత్వ సహకారంతో పాఠశాలకు అవసరమైన ఆటస్థలం కేటాయింపునకు క ృషి చేస్తానని ఈ సందరరేగా ప్రత్తిపాటి తెలిపారు. సభా కార్యక్రమం ముగిసిన తర్వాత ప్రత్తిపాటి.. విద్యార్థులు. ఉపాధ్యాయులు.. తల్లిదండ్రులు.. ఉన్నతాధికారులతో కలిసి పాఠశాలలోనే భోజనం చేశారు

## పల్నాడు జిల్లా నరసరావుపేట
## ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్ర నిర్లక్ష్యం





నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 5 : పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన వైద్య నిర్లక్ష్యం కారణంగా ఒక మహిళ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ఘటన స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. చిన్న ఆపరేషన్ కోసం ఆసుపత్రిలో చేరిన నరసరావుపేట బాలయ్య నగర్‌కు చెందిన రమాదేవి (22) అమాయకంగా వైద్యులపై నమ్మకం పెట్టుకుని చికిత్స పొందగా, ఆపరేషన్ అనంతరం జరిగిన నిర్లక్ష్యం ఆమె ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపింది.రమాదేవికి ఆపరేషన్ చేసిన వైద్యుడు నారాయణ స్వామి మరియు ఆయన సిబ్బంది చేసిన చర్యలపైనే ఈ ఆరోపణలు కేంద్రీక ృతమై ఉన్నాయి. ఆపరేషన్ పూర్తయిన కొద్ది గంటలకే బాధితురాలికి అసహనకరమైన నొప్పి మొదలైంది. దీనిని వెంటనే ఆసుపత్రి సిబ్బందికి తెలియజేసినా%--%నొప్పి సహజం మందులు వేస్తాం, ఆందోళన అవసరం లేదు అని నిర్లక్ష్యంగా స్పందించినట్లు బాధితురాలు తెలిపింది.అయితే నొప్పి గంటలకొద్దీ పెరగడంతో రమాదేవి కుటుంబసభ్యులు మరోసారి వైద్యులని సంప్రదించారు. అయినప్పటికీ వారు సరైన స్పందన ఇవ్వకపోవడంతో, శుక్రవారం నాడు కుటుంబ సభ్యులు తమ ఖర్చులతో బయట స్కానింగ్ చేయించారు. చేసిన స్కానింగ్‌లో రమాదేవి తోడ దగ్గరలో సర్జికల్ బ్లేడు మిగిలిపోయినట్లు స్పష్టంగా బయటపడింది. సర్జికల్ బ్లేడు స్కాన్‌లో కనిపించడంతో కుటుంబసభ్యులు ఒక్కసారిగా దిగ్గ్రాంతికి గురయ్యారు. ఆపరేషన్ సమయంలోనే డాక్టర్ మరియు సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరించారని, రమాదేవి ప్రాణాలకు ప్రమాదం కలిగించారని బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రమాదేవి కుటుంబసభ్యులు ఆసుపత్రి ప్రాంగణంలో ఆందోళన చేపట్టి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. చిన్న ఆపరేషన్ పేరుతో రెండు వేల ఐదు వందలు తీసుకున్నారని కూడా బాధితురాలు ఆరోపించింది.ఈ ఘటనపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి నిర్లక్ష్యం కొనసాగితే ప్రజలు ఎక్కడికి వెళ్లాలి అని ప్రశ్నిస్తున్నారు. బాధ్యులైన వైద్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.

### ఎప్పటికీ నిజమైన హీరోలు ఉపాధ్యాయులే..
## జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి.



పెన్ పవర్,గుంటూరు, డిసెంబర్, 05.మనిషిలోని అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన జ్యోతిని వెలిగించే ఉపాధ్యాయులే నిజమైన హీరోలని , వారిని జీవిత పర్యంతం గౌరవించుకోవాలని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. స ృష్టిలో ఉపాధ్యాయుని జన్మ ఎంతో చరితార్ధకమైందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ కార్యక్రమంలో భాగంగా శ్రీనివాసరావుతోటలోని శ్రీ సీతారామ విద్యాలయంలో విద్యార్థులు , వారి తల్లితండ్రులతో అయన సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ లీలా కుమారి అధ్యక్షత వహించారు. ఈ సందరరేగా అయన మాట్లాడుతూ ప్రధాని మోదీ సహకారంతో , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి లోకేష్ లు విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. తల్లితండ్రులతో తమ పిల్లల చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. కూటమి పాలనలో ప్రభుత్వ బడులు సరస్వతీ నిలయాలుగా వెలుగొందుతున్నాయన్నారు. చదువుతో పాటుగా విలువలతో కూడిన జీవితాన్ని అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని ఆళ్ళ హరి కొనియాడారు. విశిష్ట అతిధిగా పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యారంగంపై తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వ పాఠశాలల్లో చేరెందుకు విద్యార్థులు , వారి తల్లితండ్రులు ఆసక్తి చూపుతున్నారన్నారు. విద్యార్థులు చదువుకోవటానికి కావాల్సిన యూనిఫారం , పుస్తకాలు , భోజన వసతితో పాటూ కనీస ఫీజు కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవటానికి ప్రభుత్వం మరిన్ని ప్రణాళికలు రూపొందిస్తుందని రమణ అన్నారు టీడీపీ డివిజన్ అధ్యక్షులు ఉల్లి గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏ లక్ష్య సాధన కోసమైతే ఇంతటి మహోన్నతమైన కార్యక్రమాన్ని చేపట్టిందో దానిని చేరుకునేందుకు ప్రతీ ఒక్కరూ క ృషి చేయాలన్నారు. కార్పొరేట్ విద్యార్థులతో పోటీగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యానందించేందుకు క ృషి చేస్తున్న విద్యాశాఖ మంత్రి లోకేష్ కు అయన ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. సచివాలయం ఉమెన్ పోలీస్ హిమాంభి విద్యార్థినులకు బ్యాడ్ టచ్ గుడ్ టచ్ పై పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతోనూ వారి తల్లితండ్రులతోనూ కలిసి అతిధులు సహపంక్తి భోజనాలు చేశారు కార్యక్రమంలో కూటమి నేతలు వడ్డే సుబ్బారావు , ముక్తుమ్ బాషా పెద్దఎత్తున విద్యార్థుల తల్లితండ్రులు , టీచర్లు , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నాగాయలంక ప్రధాన సెంటర్ నందు పర్యటించి కోటి సంతకాల సేకరణ



పెన్ పవర్ చల్లపల్లి డిసెంబర్ 5:నాగాయలంక మండలం, నాగాయలంక ప్రధాన సెంటర్ నందు ప్రతి షాపు వద్దకు ఆటో స్టాండ్ మరియు వివిధ దుకాణాల వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారు, వారి తనయులు యువ నాయకులు సింహాద్రి వికాస్ గారు, ప్రతి ఒక్కరి దగ్గరకి వెళ్లి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య ఇది ఎలా దూరమవుతుందో, మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ వల్ల ప్రజలకు జరిగే నష్టాన్ని, కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం ప్రైవేటు వ్యక్తులు ఆర్థికంగా బలపడడానికి మాత్రమేనని, వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు గతంలో ఎన్నడూ లేని విధంగా 17 మెడికల్ కాలేజీలు తీసుకొస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దానికి ప్రైవేటు వ్యక్తి చేతుల్లో పెడుతుందని, ప్రజలకు వివరిస్తూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేయించారు...ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా బూత్ కమిటీల విభాగం అధ్యక్షులు మద్ది చిన్న, వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ చెన్ను రంగారావు, వైఎస్ఆర్సిపి జిల్లా కమిటీల సభ్యులు తోట సాయిబాబు, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు బేసాబత్తుని ప్రసాద్, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు చిట్ట చిట్ట బాలమురళీ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చోడిశెట్టి మాణిక్యాలరావు, తోట సుబ్బారావు, ఆకుతోట సుధీర్, మద్ది కొండలు, గాజుల కిషోర్, తోట గోపి, పేర్ల మల్లయ్య, సింహాద్రి శ్రీను, ఆకుల రాము మరియు పార్టీ కార్యకర్తలు, స్థానిక గ్రామస్తులు, వ్యాపారస్తులు విద్యార్థులు, తదితరులు, స్వఛరేదంగా ఈ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణలో భాగంగా సంతకాలు చేశారు

### గణపవరం పీహెచ్సీ
## సిబ్బందిపై సస్పెన్షన్ వేటు

**ఇద్దరు డాక్టర్లతో పాటు పదిమంది సిబ్బందిపై చర్యలు**



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 05 :నాదెండ్ల: విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన గణపవరం పీహెచ్సీకి సంబంధించి ఇద్దరు వైద్యాధికారులు, 10 మంది సిబ్బందిపై సస్పెన్షన్ వేటు పడింది . ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. మండలంలోని గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ వీర పాడియన్ బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన తనిఖీకి వచ్చిన సమయంలో ఆరోగ్య కేంద్రానికి తాళాలు వేసి డాక్టర్లతో పాటు సిబ్బంది కూడా వెళ్ళిపోయారు. విధి నిర్వహణలో ఉన్న ఇరువురు డాక్టర్లలో ఒక డాక్టర్ సాయంత్రం నాలుగు గంటలకే విధి నిర్వహణ ముగించుకొని వెళ్ళిపోతాడు, రెండవ డాక్టర్ సిబ్బందికి డ్యూటీ చార్ట్ చేసి వెళ్ళవలసి ఉండగా డాక్టర్ నిర్లక్ష్యంగా డ్యూటీ చార్ట్ వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి వెళ్లిపోవడంతో సిబ్బంది కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తాళాలు వేసి వెళ్లిపోయారు. అదే సమయంలో తనిఖీకి వచ్చినా కమిషనర్ కి తాళాలు వేసినట్లు గమనించి ఆగ్రహం వ్యక్తం చేసి ఫోటోలు వీడియోలు తీసుకొని వెళ్ళిపోయి. నివేదికను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖకు అందజేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇరువురు డాక్టర్లు ప్రసాద్ నాయక్, కవిత అనసూయతో పాటు పదిమంది సిబ్బందిపై వైద్య ఆరోగ్యశాఖ సస్పెన్షన్ వేటు వేసినట్లు పల్నాడు జిల్లా వైద్యాధికారి రవి తెలిపారు. వీరి స్థానంలో వివిధ ప్రాంతాల నుంచి డాక్టర్లను సిబ్బందిని డిప్టేషన్ పై నియమించినట్లు వారందరూ విధులకు హాజరైనట్లు రవి తెలిపారు.

# గ్రామీణ ప్రజల ఆరోగ్యానికే కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత

**- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**

**అద్దంకి పరిధిలో 38 సబ్ హెల్త్ సెంటర్లు మంజూరు**

**వైసీపీ హయాంలో ప్రజారోగ్యం కాగితాలకే పరిమితం**

**అనుసంధానానికే పేరెంట్స్, టీచర్స్ మీటింగ్**



పెన్ పవర్, డిసెంబర్ 5, అద్దంకి: గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. నియోజకవర్గం లోని మండల కేంద్రమైన సంతమాగులూరులో రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి వై. సత్య కుమార్ తో కలిసి శుక్రవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. ముందుగా ఇరువురు మంత్రులు సంతమాగులూరు లో 1.66 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్మాణం పూర్తి చేసుకున్న సంతమాగులూరు సచివాలయం %--% 2 ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఆ తరువాత పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో విధ్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ సంతమాగులూరుతో పాటు అద్దంకి, కొరిశపాడు గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం పూర్తయ్యిందని, వాటిని కూడా త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని ప్రకటించారు. అదే విధంగా ఏల్చూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 1.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే ఏల్చూరులోనూ పీ.హెచ్.సీ నిర్మాణం ప్రారంభిస్తామని తెలిపారు.

**ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు -**

అద్దంకి లోనే డయాలసిస్, ఎయిడ్స్ రోగులకు సేవలుఅడిగిన వెంటనే ప్రాథమిక వైద్య కేంద్రాలకు నిధులు మంజూరు చేసిన సహచర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు మంత్రి గొట్టిపాటి ధన్యవాదాలు తెలిపారు.అద్దంకి పరిధిలో మంజూరు అయిన 38 సబ్ హెల్త్ సెంటర్ల నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. సబ్ సెంటర్ల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణను వెంటనే పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా సబ్ సెంటర్ల నిర్మాణానికి ముందుకు వచ్చే స్థల దాతల పేర్లను భవనాలకు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. అద్దంకి పరిధిలోని డయాలసిస్ రోగులకు ఇబ్బంది లేకుండా 5 పడకల డయాలసిస్ సెంటర్ తో పాటు ఎయిడ్స్ చికిత్సా కేంద్రాన్ని కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తామని తెలిపారు. అద్దంకిలోని 30 పడకల ఆరోగ్య కేంద్రాన్ని ఆధునీకరిస్తామని మంత్రి చెప్పారు. ప్రజారోగ్యాన్ని వైసీపీ గాలికి వదిలేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఆరోగ్య శాఖ అభివ ృద్ధి కేవలం కాగితాలకే పరిమితం అయ్యిందని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. సంతమాగులూరు సచివాలయాన్ని కూడా సగం కట్టి వదిలేశారని, అదే విధంగా అత్యధిక ఆయకట్టు ఉన్న నాగార్జున సాగర్ అధికారులకు కూడా కనీసం కార్యాలయ భవనం లేకుండా చేశారని గత వైసీపీ ప్రభుత్వం పై ఆరోపణలు చేశారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ప్రజలకు చెప్పిన హామీలన్నీ అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అద్దంకి ప్రజల కష్టాలు తీర్చేందుకు, ఇచ్చిన మాటకు కట్టుబడి అద్దంకికి ప్రత్యేక రెవిన్యూ డివిజన్ కేటాయించడమే కాకుండా, అద్దంకి నియోజకవర్గాన్ని సీఎం చంద్రబాబు మరలా ప్రకాశం జిల్లాలో కలిపేందుకు తగు చర్యలు తీసుకున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో మాదిరి కక్షలు, కార్పణ్యాలకు తావు లేకుండా, ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుగు వెళ్తుందని ఆయన వెల్లడించారు. ప్రజలకు ఏది అవసరమో దానిని అందిస్తున్నామన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి వై సత్యకుమార్ కూడా అద్దంకి నియోజకవర్గానికి ఎంతో అండగా ఉన్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీతో కూడా సత్య కుమార్ కు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపిన మంత్రి గొట్టిపాటి, ఆ పరిచయాలతోనే వైద్య, ఆరోగ్య శాఖకు నిధులు తీసుకు వచ్చి అభివ ృద్ధి చేస్తున్నారని అభినందించారు.

**ఎలా చదువుతున్నారో తెలుసుకోవడానికే పేరెంట్స్ డే**

విద్యార్థులు ఎలా చదువుతున్నారో, ఏ విధంగా స్కూల్ కు వస్తున్నారో తెలుసుకొని వారిని అనుసంధానించడానికే మెగా పేరెంట్ అండ్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో మంత్రి లోకేష్ ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టారని తెలిపారు. డిఎస్సీ ద్వారా 16,300 మందిని ప్రభుత్వ ఉపాధ్యాయులుగా చేయడమే కాకుండా ప్రతి ఏడాది ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసేందుకు సీఎం చంద్రబాబు నిర?యించినట్లు ఆయన చెప్పారు. అద్దంకి పరిధిలో ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు కొందరు ఇంటర్ విద్యార్థులకూ దాతల సహాయంతో సైకిళ్లను ఉచితంగా అందించామన్నారు. సంతమాగులూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు కాంటినెంటల్ కాఫీ అధినేత రాజేంద్ర ప్రసాద్ ఆర్థిక సహాయంతో 350 సైకిళ్లను, అసిస్ట్ సేవా సంస్థ ద్వారా 150 సైకిళ్లను శుక్రవారం అందించామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాలో పాఠశాల విద్యను నిర్వీర్యం చేసేలా చర్యలు చేపట్టారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. సంతమాగులూరు ఎస్సీ హాస్టల్ వైసీపీ ప్రభుత్వ హయాంలో సరైన సౌకర్యాలు లేక మూత పడిందని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మరలా దానిని ఆధునీకరించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎనుబర్ల ఎల్లమంద, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హెల్త్ అధికారి పద్మావతి, డిఎంహెచ్ఓ విజయమ్మ, చీరాల రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, డీఈఓ పురుషోత్తమరావు, గంగాధర్ రావు,మండల అభివ ృద్ధి అధికారి జ్యోతిర్మాయి,తాసిల్దార్ రవిబాబు, మండల విద్యాశాఖ అధికారులు వేమవరపు కోటేశ్వరరావు, దినేష్ కుమార్, ప్రాథమిక వైద్యాధికారి నిర్మల్ కుమార్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చేవూరి వాసు రెడ్డి, మాజీ జడ్పిటిసి చింతా రామారావు, మండల నాయకులు అట్లా పెద్ద వెంకటరెడ్డి, గడ్డం నాగిరెడ్డి, సంతమాగులూరు గ్రామ సర్పంచ్ పుచ్చకాయల నాగేశ్వరరావు, జనసేన పార్టీ నియోజకవర్గం అధ్యక్షులు చల్లా వెంకట క ృషా?రావు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్యదర్శి మోతాదు బాషా, కూటమి ప్రభుత్వం నాయకులు,కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఆరోగ్యమే కుటుంబానికి తరగని సంపద

**డ్వాక్రా, మెప్మా మహిళల ఆరోగ్య రక్షణకోసం మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి సురక్ష పథకాన్నిలాంఛనంగా ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 05చిలకలూరిపేట: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య రక్షణలో భాగంగా వారికి ఉచిత వైద్యసేవలు, ఉచిత పరీక్షల్ని సఖి సురక్ష పథకం కింద అందిస్తున్నారని, కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోని ఉచిత వైద్య పథకాల్ని కూడా దీనికి అనుసంధానించారని శాసనసభ్యులు ప్రత్తిపాటి చెప్పారు. సమాజ ఆర్థిక ప్రగతిలో కీలకంగా వ్యవహరిస్తున్న డ్వాక్రా మహిళలు తమ ఆరోగ్యాన్ని పదిలంగా చూసుకోవాలని, వారికోసమే మెప్మా విభాగం ఉచిత వైద్య సేవలు..పరీక్షలు అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు.శుక్రవారం ఆయన స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సఖి సురక్ష వైద్యసేవా, పరీక్ష కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. డ్వాక్రా, మెప్మా విభాగాల్లోని 35 సంవత్సరాలు పైబడిన మహిళలకు సఖి సురక్ష పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న ఉచిత వైద్యసేవల్ని వారు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలో ఈ వైద్య సేవలు అందిస్తున్నారని, ఏపీలోని 3 లక్షల మంది డ్వాక్రా మహిళలు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రత్తిపాటి తెలిపారు. మహిళల ఆరోగ్యమే ప్రతి కుటుంబానికి తరగని సంపదని. వారు ఉత్సాహంగా పనులు చక్కబెడితేనే ఇల్లైనా, సమాజమైనా, రాష్ట్రమైనా బాగుంటాయన్నారు. అన్నిరకాల దీరకాలిక, సాధారణ వ్యాధులు.. ఇతరత్రా అనారోగ్య సమస్యలతో బాధపడేవారు ఈ పథకం సేవలు వినియోగించు కోవాలన్నారు. త్వరలో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న సంజీవని ఆరోగ్యయాప్ లో తాజాగా సేకరించిన మహిళల ఆరోగ్య సమాచారాన్ని పొందుపరచాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, మెప్మా పీడీ మురళి, మెప్మా సిఏయం అరిఫా సుల్తానా, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, ఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.



## టి యం రావు పాఠశాలలో
## పేరెంట్స్.. టీచర్స్ సమావేశం



భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్,5:స్థానిక తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ జరిగింది .ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా భట్టిప్రోలు మండల తహ సిల్దార్ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ శాంత లక్ష్మి, పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు, పులికొండ రాజేష్ఎస్ఎంసి కుమార్ విచ్చేయటం జరిగింది. ఎస్ఎంసి చైర్ పర్సన్ అత్తోట సుగుణ కుమారి అధ్యక్షతన పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరు రామకోటేశ్వరరావు సారధ్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. తహసిల్దార్, ఎం శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ అనగానే శాంత లక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల పిఎస్ ల్యాబ్ మరియు లైబ్రరీ లలో ఏర్పాటుచేసిన ప్రదర్శనను తిలకించి సంతోషాన్ని వ్యక్తం చేశారు.సుమారు వందమంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.అతిథులు ,వక్తలు పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలు విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడే విషయాలను,ప్రభుత్వ పథకాలను,విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు ను తీర్చిదిద్దే అవకాశాలను వివరించారు. కోటేశ్వరమ్మ పదో తరగతి వందరోజుల కార్యక్రమాన్ని మార్చి 24 ఎస్ఎస్ సి ఫలితాలను సమీక్షించారు. ఉమామహేశ్వరరావు మాస్టారు పాఠశాలలో ఉన్న వివిధ మౌలిక సదుపాయాలు విద్య కొరకు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు, పాఠశాల స్థాపన మొదలగు విషయాలు ను తల్లిదండ్రులకు వివరించారు.ముఖ్య అతిథులను పాఠశాల కరస్పాండెంట్, ఎస్ఎంసి చైర్ పర్సన్ ప్రధానోపాధ్యాయులు సత్కరించి పోటీలలో విజేతలైన తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు.

## చట్టబద్ధత ద్వారా మాత్రమే పిల్లలను దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 5శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా మహిళాభివ ృద్ధి మరియు శిశు సంక్షేమ అధికారిణి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా శిశు గ ృహం నందు ఆశ్రమం పొందుతున్న ఇద్దరు పిల్లలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా దత్తత కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చట్టబద్ధంగా పిల్లలు లేని తల్లిదండ్రులకు దత్తత ఇవ్వడం జరుగుతుందన్నారు. పిల్లలను దత్తత కోరు తల్లిదండ్రులు సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ ఏజెన్సీ ( సి ఎ ఆర్ ఎ ) ద్వారా వారి వివరాలను పోర్టల్ లో నమోదు చేయవలసి ఉంటుందని ఆయన అన్నారు. పెళ్లయిన తర్వాత రెండు సంవత్సరాల వరకు ఎవరికైతే పిల్లలు ఉండరో అటువంటి వారికి దత్తత తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు కారా పోర్టల్ లో వారి తాలూకు స్థితిగతులు, ఆర్థిక స్తోమత, ఆరోగ్య పరిస్థితులు, ఎటువంటి పిల్లలు కావాలి, ఏ వయసు వారు కావాలి సంబంధిత వివరాలు పొందుపరచాలన్నారు. కారా పోర్టల్ లోని జాబితాలో సీనియారిటీ ప్రకారం పిల్లలను దత్తత ఇవ్వడం జరుగుతుందన్నారు సి ఎ ఆర్ ఎ పోర్టల్ లో పిల్లలను దత్తత కోసం నమోదు చేసుకున్న బెంగళూరు మరియు చెన్నై కు చెందిన దత్తత తల్లిదండ్రులకు కారా నూతన మార్గదర్శకాలననుసరించి దత్తత ఇవ్వడమైనదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు.బాపట్ల జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా పిల్లలను దత్తత ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. పిల్లలు లేని తల్లిదండ్రులు పిల్లల కొరకు మిషన్ వాత్సల్య పోర్టల్ నందు నమోదు చేసుకున్న యెడల వారికి ప్రభుత్వం నుండి చట్టబద్ధమైనటువంటి దత్తత ద్వారా పిల్లల్ని ఇవ్వడం జరుగుతుంది అని చెప్పారుఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి డి రాధా మాధవి,జిల్లా బాలల పరిరక్షణ అధికారి , క ృష? బాలల సంరక్షణ అధికారి పురుషోత్తమరావు, శిశు గ ృహ మేనేజర్ రోజిలిన్, దత్తత తల్లిదండ్రులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నరసరావుపేటలో
## మెగా పీటీఎం 3.0

**బడి పిలుపు వికసిత్ ఆంధ్రకు మలుపు**



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 5 : విద్యను అందరికీ చేరువ చేస్తూ, ప్రతి కుటుంబాన్ని పాఠశాల అభివ ృద్ధిలో భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బడి పిలుపు వికసిత్ ఆంధ్రకు మలుపు అనే నినాదంతో మెగా తల్లిదండ్రులు%--%ఉపాధ్యాయుల సమావేశం (పిటీఎం 3.0) నరసరావుపేట శుక్రవారం నాడు నియోజకవర్గంలో విశేషంగా జరిగింది.నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన ఈ సమావేశాల్లో నరసరావుపేట శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో సుదీరంగా చర్చించారు. పాఠశాల పరిసరాలు పండగ వాతావరణాన్ని తలపించాయి. విద్యార్థులు సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించగా, ప్రజాప్రతినిధిని ఆప్యాయంగా ఆహ్వానించారు. పిటీఎం 3.0 నిర్వహించిన పాఠశాలలు: ప్రకాష్ నగర్ %--% తిలక్ స్మారక ఉన్నత పాఠశాల, క్రిస్టియన్ పాలెం 5వ వార్డు శ్రీ అంబేద్కర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల, నరసరావుపేట మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల, నరసరావుపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, శంకర్ భారతిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంలో శాసనసభ్యుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి నేత ృత్వంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న నిర?యాల వల్ల ఆంధ్రప్రదేశ్ విద్యారంగం వేగంగా అభివ ృద్ధి చెందుతోందని అయన తెలిపారు. ప్రతి పాఠశాలను ఆధునిక వసతులతో తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు.తల్లిదండ్రులు %--% ఉపాధ్యాయులు %--% ప్రభుత్వం కలిసి పనిచేసే సమయమిదని శాసనసభ్యుడు పేర్కొన్నారు. తల్లిదండ్రుల సూచనలు భవిష్యత్తు చర్యల్లో కీలకం అవుతాయని అన్నారు. మీ పిల్లలు రేపటి దేశ భవిష్యత్తని, వారి ఎదుగుదల కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలకు వేలాదిమంది తల్లిదండ్రులు హాజరై పాఠశాల అభివ ృద్ధి, విద్యార్థుల ప్రతిభ, ఇంగ్లిష్ బదులు తెలుగుమాధ్యమం బలపరచడం, డిజిటల్ తరగతులు, మరుగుదొడ్ల నిర్మాణం వంటి అంశాలపై తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు. ఈ సమావేశాల్లో ఉమ్మడి కూటమి నాయకులు కూడా పాల్గొన్నారు

## మెగా పేరెంట్స్ ఈవెంట్‌లో పాల్గొన్న.. ఎమ్మెల్యే గళ్ళా మాధవి..

పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 05.విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమన్వయం అత్యంత కీలకం ఎమ్మెల్యే గళ్ళా మాధవి..గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఏటి అగ్రహారం పాఠశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పేరెంట్స్ కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాలలోని ఎన్.సీసీ క్యాడెట్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ....రాష్ట్రంలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 3.0 ద్వారా తల్లిదండ్రులు %--% ఉపాధ్యాయుల మధ్య సమన్వయాన్ని పెంచి విద్యార్థుల విద్యా పురోగతిని సక్రమంగా పర్యవేక్షించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన చర్యలు ఎంతో ప్రశంసనీయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కొత్త పాఠ్యపుస్తకాలలో లింగ సమానతను ప్రతిబింబించే విధంగా చేసిన మార్పులు విద్యార్థుల్లో సరైన ద ృక్పథాన్ని పెంపొందిస్తాయని చెప్పారు.స్కూల్ పై తల్లిదండ్రుల అభిప్రాయాలు అత్యంత విలువైనవని, పిల్లల పర్యవేక్షణ ఇంటి నుంచే ప్రారంభమవుతుందని, హోం వర్క్, క్రమశిక్షణ, మొబైల్ వినియోగం, ప్రవర్తన వంటి అంశాల్లో తల్లిదండ్రులు సరైన ద ృష్టి పెట్టాలని సూచించారు. 76% ఉత్తీర?త సాధించిన ఈ పాఠశాల 85%--%90% పైగా లక్ష్యంగా పెట్టుకొని ర్యాంకులు మరింత పెంచాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ప్రిన్సిపాల్స్, టీచర్స్, విద్యార్థులను కోరారు.కాన్స్టిట్యూషన్ డే సందర్భంగా నిర్వహించిన మాక్ అసెంబ్లీ పై గళ్ళా మాధవి ప్రత్యేకంగా స్పందిస్తూ..విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, సివిక్ సెన్స్ పెంచేందుకు నారా లోకేష్ ప్రారంభించిన ఈ కార్యక్రమం ఎంతో ప్రయోజనకరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ స్కూల్ నుంచి కూడా భవిష్యత్‌లో ఎమ్మెల్యేలా ఎదిగే నాయకులు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాలలో ఉన్న తాగునీటి ప్యూరిఫయర్, టాయిలెట్స్, క్లాసులు, గ్రౌండ్ వంటి సమస్యలను త్వరలో పరిష్కరించి ఈ స్కూల్‌ను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి భరోసా ఇచ్చారు. టెన్త్ క్లాస్ మరియు నైన్త్ క్లాస్‌లలో ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించిన ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలను జూన్ నెలలో ప్రత్యేక ట్రిప్‌కు తీసుకెళ్తామని ప్రకటించి విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపారు. చివరిగా తల్లిదండ్రులు పిల్లలను ఫోన్లకు దూరంగా ఉంచి, బాధ్యతతో పెంచాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. ఈ కార్యక్రమంలో అడకా పద్మావతి, తుమ్మల నాగేశ్వరరావు, అడక శ్రీను, గొర్ల మల్లేశ్వరి, దాసరి వెంకటేశ్వరావు,ఖాజా వలి, పఠాన్ అస్మా తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులదే - జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

పెన్ పవర్, డిసెంబర్ 5, అద్దంకి : రాయిని శిల్పం, మట్టిని కుండలు చేసినట్లుగానే నేటి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. మెగా పీటీఎం(తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం) పండుగ వాతావరణంలో నియోజకవర్గం లోని బల్లికురవ మండలం కొప్పెరపాడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగింది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఆహ్లాదకరంగా జరిగింది. విద్యార్థుల ప్రతిభా పాఠవాలను తల్లిదండ్రులకు వివరిస్తూ హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. పాఠశాలలో 429 మంది విద్యార్థిని,విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసరావు తెలిపారు. ఈ పాఠశాలలోని విద్యార్థులు జిల్లా స్థాయిలో అనేక బహుమతులు సాధించారంటూ తల్లిదండ్రులు, అతిథులకు నివేదికను వివరించారు. జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పదో తరగతి విద్యార్థి వై.మోహన కరుణ, తొమ్మిదో తరగతి విద్యార్థి సురభి విల్సన్ కుమార్, ఎనిమిదో తరగతి విద్యార్థి ఎం ఎహరేశ్వర్ ప్రథమ బహుమతులు సాధించగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు పతకాలు, అవార్డులను అందజేశారు. పదో తరగతి విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా రూపొందించిన వందరోజుల వార్షిక ప్రణాళిక పుస్తకాన్ని కలెక్టర్ విడుదల చేశారు. పాఠశాల కు 1.25 లక్షలు విరాళం అందించిన విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకటేశ్వరస్వామి దంపతులను కలెక్టర్ వినోద్ కుమార్ సత్కరించారు. అనంతరం మధ్యాహ్నం భోజన పథకం కింద విద్యార్థులకు సిద్ధం చేసిన ఆహార పదార్థాలు, వంటశాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. పాఠాలు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు చెబుతున్నారా, ప్రతిరోజు ఇలానే నాణ్యమైన భోజనం వడ్డిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మీరు చదువుకుని



పెద్దవారయ్యాక ఏం చేయాలనుకుంటున్నారంటూ విద్యార్థులతో మాట్లాడారు విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారి ఉజ్వల భవిష్యత్తు కొరకు ముందుకు తీసుకు వెళ్ళాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కలెక్టర్ చెప్పారు. పిల్లలు ఎలా చదువుతున్నారు, ఏ సమయంలో ఏం చేస్తున్నారు,ఎలా సమయాన్ని గడుపుతున్నారో నిశితంగా గమనించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. మంచి తరం రావాలంటే ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యాబోధన అందించాలన్నారు. టాపర్స్ గా ఎదిగిన వారంతా ప్రభుత్వ బడులలో చదువుకున్న వారేనని పునరుద్ఘాటించారు. ప్రభుత్వ పాఠశాలలపై విశ్వసనీయత పెంచడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే మెగా పీటీఎం కార్యక్రమాన్ని ప్రభుత్వం సమర్థంగా నిర్వహిస్తుందన్నారు ప్రభుత్వ ఉద్దేశాన్ని పరిగణనలోకి తీసుకుని మట్టిలో మాణిక్యాలను వెలికితీయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. సామాజిక స్పృహ పెంచుకోవాలని ఆయన సూచించారు . ఈ పాఠశాల నుంచి ఎన్ టి ఎస్ ఈ పరీక్షకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరుకావాలని, ఒలంపియాడ్ కు వెళ్లాలన్నారు. సమాజంలో మనం ఎప్పుడు నెంబర్ వన్ గా ఉండాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు. కొంచెం కష్టపడి చదివితే ఇవన్నీ సాధ్యమేనని విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. సమాజంలో బోలెడన్ని ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు . వాటిని అందిపుచ్చుకోవాలనే ఆలోచనతో విద్యార్థులు ఆసక్తితో ఇష్టంగా చదవాలన్నారు. తల్లిదండ్రులకు వారి పిల్లల మీద సమానంగా ఎలాంటి ప్రేమ ఉంటుందో అదే మాదిరిగా ఏ సబ్జెక్ట్ అయినా ఒకటి కష్టం మరొకటి సులువు అనే భావన లేకుండా ఇష్టంతో చదవాలన్నారు. అప్పుడే మీ లక్ష్యాలను చేరుకోగలరని విద్యార్థులకు కలెక్టర్ మార్గ నిర్దేశం చేశారు. ముఖ్యంగా పదో తరగతి చదివే విద్యార్థులంతా నూరు శాతం ఉత్తీర?త సాధించాలి, రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా ప్రథమ శ్రేణిలో నిలిచేందుకు కృషి చేయాలన్నారు. నా పాఠశాల తరగతి గదులలో నా చిన్ననాటి మధురమైన ఘట్టాలు గుర్తుకు వస్తున్నాయని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. కరా?టకలోని వెస్ట్రన్ గాడ్స్ లో అటవీ ప్రాంతంలో ఉన్న ఒక ప్రభుత్వ బడిలోనే చదువుకున్నాను. అక్కడ నుంచి చాలామంది స్టేట్ టాపర్స్ వచ్చారని, ఇంటర్మీడియట్ బయాలజీ సబ్జెక్టులో 100కు 99 మార్కులు సాధించి కరా?టక రాష్ట్రంలో టాపర్ గా నిలిచానన్నారు. బయాలజీ సబ్జెక్టు అధికంగా చదివే వాడ్ని అందుకే మెడిసిన్ లో నేను 53వ ర్యాంక్ సాధించానని తన మధుర జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. పాఠశాలలో ఉండటం నాకు చాలా ఇష్టం, అందుకే ఎన్ఎస్ఎస్ లోను పనిచేశానన్నారు. నా సోదరుడు ఆర్ వి ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో చదివి గొప్ప ఇంజినీర్ అయ్యారు. అది చూసి నేను కూడా ఇంజినీర్ కావాలనుకున్నాను.కానీ బయాలజీలో అధికంగా మార్కుల రావడంతో డాక్టర్ ని అయ్యానని, సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఐఏఎస్ అధికారిని అయ్యానని విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే మీరు ఇలానే ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. నా జీవితంలో మరువలేను కె.లక్ష్మీఅమూల్య, 9వ తరగతి, కొప్పెరపాడు గ్రామం ఈ పాఠశాలలో పాఠాలు బాగా చెబుతున్నారు. ఇక్కడికి వస్తే నాకెంతో సంతోషంగా ఉంటుంది. మా తల్లిదండ్రులను పిలిచి మాట్లాడటం మంచిగా అనిపించింది. ఈ కార్యక్రమం నా జీవితంలో మరువలేను. నాకెంతో ఆనందంగా ఉంది. బాగా చదువుకుంటున్నారు దానయ్య విద్యార్థి తం( ఇక్కడ నా పిల్లలు బాగా చదువుకుంటున్నారు. మార్కులు బాగా వస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో మంచి మార్కులు వస్తున్నాయని నా ఇద్దరు పిల్లల్ని ఇక్కడే చదివిస్తున్నాను. వివిధ రంగాలలోనూ వారిని తీర్చిదిద్దడం నాకు సంతోషంగా ఉంది. పాఠాలు అర్థం కాకపోతే ఉపాధ్యాయులు మరలా చెబుతుంటారు. ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమం చేయడం ఎంతో సంతోషంగా ఉంది. మా పిల్లలు ఎలా చదువుతున్నారో మాకు స్పష్టంగా వివరించారు. క్రమశిక్షణకు మారుపే అంజి బాబు - స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యు ఈ పాఠశాల క్రమశిక్షణకు పెట్టింది పేరు. చిన్నారులపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. ఉపాధ్యాయులు ఎంతో శ్రద్ధగా పాఠాలు చెబుతున్నారు. ఆర్థిక పరిస్థితుల నిర్వహణపై ప్రత్యేక తరగతులు ఉండడం చాలా బాగుంది . ఆడపిల్లలకు టైలరింగ్ శిక్షణ ఇవ్వడం మంచి పరిణామం. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చదువు మెరుగుపడుతుం ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం.రవి నాయక్, ఎంపీడీవో కుసుమకుమారి, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు

# 22ఏ భూముల దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా సమర్పించాలి

చల్లపల్లి పెన్ పవర్ డిసెంబర్ 5కృషా?జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచనఅవనిగడ్డలో భూముల క్రమబద్ధీకరణ దస్తావేజులు, పట్టాల పంపిణీ22ఏ భూముల వారు తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా సమర్పించాలని కృషా?జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. శుక్రవారం అవనిగడ్డ రెవిన్యూ హాలులో జీఓ నెంబర్-30 ద్వారా ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ, రిజిస్ట్రేషన్ దస్తావేజులు, పట్టాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విచ్చేసి నివాసితులకు క్రమబద్ధీకరణ పట్టాలు, రిజిస్ట్రేషన్ దస్తావేజులు పంపిణీ చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 22ఏ భూముల సమస్యల పరిష్కారం కోసం కాగితాలు పట్టుకొని కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ముందుగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే తాము వాటిని క్రమపద్ధతిలో పరిష్కారం చేస్తామని ప్రకటించారు. నలభై ఏళ్ళుగా నివసిస్తున్నా ఇంటి స్థలంపై ఎటువంటి హక్కు లేని పేదలను గుర్తించి, నలభై మందికి




హక్కులు కల్పిస్తూ క్రమబద్ధీకరించి రిజిస్ట్రేషన్ దస్తావేజులు, పట్టాలు అందించి వారికి హక్కులు కల్పించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఈ సమస్యను ప్రతినిత్యం తన దృష్టికి తీసుకువస్తూ వేగవంతమైన పరిష్కారం అందించడంలో కీలక పాత్ర వహించారన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పేదలు తాము నివసించే భూమి తమ ఆధీనంలో ఉన్నప్పటికీ గత కొన్నేళ్లుగా ఎలాంటి హక్కులు లేక ఆందోళన చెందుతున్న నేపథ్యంలో వారి సమస్యలు గుర్తించి వారి భూములు క్రమబద్ధీకరించి హక్కులు కల్పించడంలో కీలక పాత్ర వహించిన జిల్లా కలెక్టర్ బాలాజీ సేవలు ప్రశంసనీయం అన్నారు. కలెక్టర్ బాలాజీ చేపట్టిన ఈ మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములైన తహసీల్దార్ నాగమల్లేశ్వరరావును, రెవెన్యూ కార్యాలయ సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. 22ఏ భూముల దరఖాస్తులు జిల్లా కలెక్టర్ సూచన మేరకు ఆన్లైన్ ద్వారా సమర్పించాలని సూచించారు. అనంతరం పేదలకు రిజిస్ట్రేషన్ దస్తావేజులు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందరరేగా పదోన్నతితో కూడిన బదిలీపై వెళుతున్న తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు దంపతులను కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, ఎంపీడీఓ మరియాదేవి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా దింతెనపాడు ఎంపీపీ స్కూల్‌లో మెగా పిటీఎం 3.0

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 05 :ఎడ్లపాడు : మండలంలోని దింతెనపాడు గ్రామంలోని స్థానిక ఎంపీపీ పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్%--%టీచర్ మీటింగ్ 3.0 ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ స్కూల్ చైర్మన్ కొచ్చర్ల చందు హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, పిల్లలకు చదువు మాత్రమే కాకుండా క్రమశిక్షణ కూడా గురువులే నేర్పిస్తారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు వారానికో లేదా నెలకోసారి పాఠశాలను సందర్శించి, తమ పిల్లల చదువుల పురోగతి మరియు మార్కులను పరిశీలించాలని సూచించారు. పాఠశాల హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులోని మార్కులను తల్లిదండ్రులు పరిశీలించి సంతకం చేయాలని కోరారు. అదే విధంగా ఆటపాటలపై కూడా పిల్లల భాగస్వామ్యం పెంచాలని ఆయన అన్నారు.కార్యక్రమం అనంతరం పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన విందులో చైర్మన్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. మధ్యాహ్న భోజనంపై తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు.తదుపరి భాగంలో హెచ్ఎం జ్యోత్స్న, ఉపాధ్యాయుడు షేక్ బాజీవలి తల్లిదండ్రులతో సమావేశమై, విద్యార్థుల వ్యక్తిగత మార్కులు మరియు వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించారు. .ఈ కార్యక్రమంలో హెచ్ఎం జ్యోత్స్న, ఉపాధ్యాయులు బాజీవలి, పంచాయతీ సెక్రటరీ నాగరాజా, మాజీ సర్పంచ్ చంద్రకళ రాజు, వైస్ సర్పంచ్ యెహోవాను, తల్లిదండ్రులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో ఉపాధ్యాయులు మాట్లాడుతూ, తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థుల చదువుతో పాటు ఆటపాటల్లోను 100 శాతం కృషి చేస్తామని, ప్రతి విద్యార్థి వ్యక్తిగత అభివృద్ధికి శ్రద్ధ చూపి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపా

## కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన



గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 5:కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన చేపట్టడం జరుగుతుందని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య ఏజెన్సీ డీఈవో వై మల్లేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పలు పాఠశాలలో జరుగుతున్న మెగా పిటిఎం సమావేశాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల వేము లోవ ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాల లో జరుగుతున్న సమావేశంలో డిడి రుక్మండయ్య పాల్గొని గిరిజన సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు తదితర విషయాలను తల్లిదండ్రులకు వివరించారు. అలాగే నెల్లిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన సమావేశంలో ఏజెన్సీ డీఈవో తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు ,బాలికల ఉన్నత పాఠశాలలు ,జూనియర్ కాలేజీల్లో జరిగిన ఆత్మీయ సమావేశాల్లో ఎంపీపీ కృషా?రెడ్డి ,జడ్పిటిసి బేబీ రత్నం, వైస్ ఎంపీపీ గంగాదేవి ,సర్పంచ్ అక్కమ్మ, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

### గుంటూరు నగరంలో తిరుప్పాణాళ్వార్ తిరునక్షత్ర వేడుకలు..



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 05.ఆంధ్రప్రదేశ్ నిత్యదాస సాంప్రదాయ పరిరక్షణా సమితి ( తిరుప్పాణీయం) వారిచే గుంటూరు నగరంలోని చుట్టుగుంట శ్రీశ్రీశ్రీ పోలేరమ్మతల్లి దేవస్థానం నందు తిరుప్పాణీయం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్రనలుమూలల నుంచి సుమారు 300 మందికి పైగా నిత్యదాస అర్చక పురోహిత హరిదాసులు పాల్గొని, సామూహిక సంకీర్తనా గానముతో , ఆధ్యాత్మిక ఉపన్యాసాలతో శ్రీవైష?వ ఆళ్వారులలో ఒకరైన తిరుప్పాణాళ్వార్ వారికి తిరునక్షత్ర వేడుక నిర్వహించారు. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ సకల కళాకారుల సంక్షేమ సంఘ నాయకులు విచ్చేసి, 155 మంది హరిదాసులకు కళాకారుల గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందరరేగా సకల కళాకారుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమాన్ దువ్వి రామారావు మాట్లాడుతూ, ప్రతి పేదకళాకారుడికి ఆర్థికపరంగా అండగా ఉంటామని, హరిదాసులందరికీ కళాకారుల పెన్షన్ ఇప్పించడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులు, తిరుప్పాణీయం ఆచార్యులు శ్రీమాన్ శ్రీనివాస పెరుమాళ్ మాట్లాడుతూ " రాష్ట్రంలోని హరిదాసులందరూ ఒక తాటిపైకి వచ్చి, కళాకారుల గుర్తింపు కై పోరాడాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. అలాగే ప్రభుత్వ గెజిట్ లో " నిత్యదాసులు" అనే పేరు కూడా నమోదు చేయాల్సిన అవసరం ఉందని, దానికోసం సంఘటిత పోరాటం త్వరలో ప్రారంభమవుతుందని తెలియజేశారు.

## టి యం రావు పాఠశాలలో పేరెంట్స్.. టీచర్స్ సమావేశం

భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్,5:స్థానిక తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ జరిగింది .ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా భట్టిప్రోలు మండల తహ సిల్దార్ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ శాంత లక్ష్మి, పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు, పులికొండ రాజేష్ఎస్ఎంసి కుమార్ విచ్చేయటం జరిగింది. ఎస్ఎంసి చైర్ పర్సన్ అత్తోట సుగుణ కుమారి అధ్యక్షతన పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరు రామకోటేశ్వరరావు సారధ్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. తహసిల్దార్, ఎం శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ అనగానే శాంత లక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల పిఎస్ ల్యాబ్ మరియు లైబ్రరీ లలో ఏర్పాటుచేసిన ప్రదర్శనను తిలకించి సంతోషాన్ని వ్యక్తం చేశారు.సుమారు వందమంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.అతిథులు ,వక్తలు పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలు విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడే విషయాలను,ప్రభుత్వ పథకాలను,విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశాలను వివరించారు. కోటేశ్వరమ్మ పదో తరగతి



వందరోజుల కార్యక్రమాన్ని మార్చి 24 ఎస్ఎస్ సి ఫలితాలను సమీక్షించారు. ఉమామహేశ్వరరావు మాస్టారు పాఠశాలలో ఉన్న వివిధ మౌలిక సదుపాయాలు విద్య కొరకు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు, పాఠశాల స్థాపన మొదలగు విషయాలు ను తల్లిదండ్రులకు వివరించారు.ముఖ్య అతిథులను పాఠశాల కరస్పాండెంట్, ఎస్ఎంసి చైర్ పర్సన్ ప్రధానోపాధ్యాయులు సత్కరించి పోటీలలో విజేతలైన తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు.

## మహిళల ఆరోగ్యమే కుటుంబానికి తరగని సంపద : ప్రత్తిపాటి




చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 05 చిలకలూరిపేట: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య రక్షణలో భాగంగా వారికి ఉచిత వైద్యసేవలు, ఉచిత పరీక్షల్ని సఖి సురక్ష పథకం కింద అందిస్తున్నారని, కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోని ఉచిత వైద్య పథకాల్ని కూడా దీనికి అనుసంధానించారని శాసనసభ్యులు ప్రత్తిపాటి చెప్పారు. సమాజ ఆర్థిక ప్రగతిలో కీలకంగా వ్యవహరిస్తున్న డ్వాక్రా మహిళలు తమ ఆరోగ్యాన్ని పదిలంగా చూసుకోవాలని, వారికోసమే మెప్మా విభాగం ఉచిత వైద్య సేవలు..పరీక్షలు అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారుశుక్రవారం ఆయన స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సఖి సురక్ష వైద్యసేవా, పరీక్ష కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. డ్వాక్రా, మెప్మా విభాగాల్లోని 35 సంవత్సరాలు పైబడిన మహిళలకు సఖి సురక్ష పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న ఉచిత వైద్యసేవల్ని వారు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలో ఈ వైద్య సేవలు అందిస్తున్నారని, ఏపీలోని 3 లక్షల మంది డ్వాక్రా మహిళలు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రత్తిపాటి తెలిపారు. మహిళల ఆరోగ్యమే ప్రతి కుటుంబానికి తరగని సంపదని. , రాష్ట్రమైనా బాగుంటాయన్నారు. అన్నిరకాల దీరికాలిక, సాధారణ వ్యాధులు.. ఇతరత్రా అనారోగ్య సమస్యలతో బాధపడేవారు ఈ పథకం సేవలు వినియోగించు కోవాలన్నారు. త్వరలో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న సంజీవని ఆరోగ్యయాప్ లో తాజాగా సేకరించిన మహిళల ఆరోగ్య సమాచారాన్ని పొందుపరచాలని ఈ సందరరేగా ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, మెప్మా పీడీ మురళి, మెప్మా సిఏయం అరిఫా సుల్తానా, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, ఆర్పి లు తదితరులు పాల్గొన్నారు

## కాజులూరు మండలంలో ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్



కాజులూరు, పెన్ పవర్, డిసెంబర్ 5:కాజులూరు మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్లు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భవితా కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమానికి మండల తహసీల్దార్ జి.ఆర్. ఠాగూర్, ఎంపీడీవో జే రాంబాబు,ఏఓ పద్మ, ఈవోపీఆర్డీ ,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మండల విద్యాశాఖా ధికారి-2 జాన్అధ్యక్షత వహించారు.ఈ సందరరేగా ఎంఈఓ -2 జాన్ మాట్లాడు తూ భవితా సిబ్బంది సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తల్లిదండ్రులు పిల్లల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. మండల పరిషత్ పద్మ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు ముందుగానే అవసరమైన సదుపాయాలు కల్పించి, వారిని ప్రోత్సహించడం సమాజం బాధ్యత అని పేర్కొన్నారు. తహసీల్దార్ ఠాగూర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు, మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు ఇలాంటి పిల్లలకు అండగా నిలవాలని తెలిపారు. కార్యక్రమంలో ఐ ఈఆర్ టి లు జయప్రకాశ్, శివ ఒంపోలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అంతే కాకుండా మండల పరిధిలోని ఒంటి తాడి, శీలలంక, కాజులూరు, పెనుమల్ల, గొల్లపాలెం, శలపాక గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎంఈఓలు , జాన్, హెచ్ఎంలు, సర్పంచులు, కూటమి నేతల ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే సమావేశాలు నిర్వహించారు. గొల్లపాలెం హై స్కూల్లో హెచ్ఎం సుశీల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. సలపాక సర్పంచ్ పోతుల గనిరాజు, శీలలంక సర్పంచ్ నెల్లి బ్రహ్మాజీ ఆధ్వర్యంలో పేరెంట్స్ మీటింగ్లు జరిగాయి.ప్రైవేట్ పాఠశాలలైన కాజులూరు, గొల్లపాలెం కాకతీయ, నవోదయ, విద్యార్థినికేతన్, వినాయక పాఠశాలలో కూడా పేరెంట్స్ డే కార్యక్రమాలు నిర్వహించారు. కాజులూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్క శ్రీను విద్యార్థులకు స్టేషనరీ సామగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమాల్లో పీఈటీ సునీల్ కుమార్, అంగర కృష?, నక్క శ్రీను, అత్తిలి వెంకటరమణ, తాడి రామారెడ్డి, వనమాడి శీను, దాసరి బాబులు, కోక హరి, మాతా నాగరాజు, అంగర శీను, నల్లం నాగేశ్వరరావు, బుర్రె సంజయ్ కుమార్, బుర్రె శివ, పలివెల రాజు తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన.. కాకర్ల సురేష్

సీతారాంపురం పెన్ పవర్‌బిడిసెంబర్ 05:ఇటీవల గుండె పోటుతో మ ృతి చెందిన జేఎల్ఎం మహిమలూరి వెంకటేష్ కుటుంబాన్ని ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పరామర్శించారు. సీతారామపురం మండలంలోని పబ్బులేటిపల్లి గ్రామానికి చెందిన మహిమలూరి వెంకటేష్ గుండెపోటుతో హఠాత్తుగా మరణించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కాకల సురేష్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో , మ ృతుడు తండ్రి మహిమలూరు రమణయ్య మరియు మండల టిడిపి మాజీ కన్వీనర్ ప్రభాకర్ రాజు,మారంరెడ్డి పల్లి సొసైటీ అధ్యక్షుడు సోమనబోయిన రాజశేఖర్,సర్పంచ్ ఆదినారాయణ, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## మారం రెడ్డి పల్లి సొసైటీ చైర్మన్. సోమనబోయిన రాజశేఖర్..



సీతారాంపురం పెన్ పవర్‌బిడిసెంబర్ 05:మారం రెడ్డి పల్లి ప్రాథమిక సహకార కార్యాలయం ముందు శనివారం ఉదయం యూరియా అందుబాటులో ఉంటుందని సొసైటీ చైర్మన్ సోమన బోయిన రాజశేఖర్ తెలిపారు. రైతులకు అందుబాటులో 18 టన్నులు (400) వందల బస్తాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. యూరియా కావలసిన మండలంలోని రైతులు ఆధార్ కార్డు జిరాక్స్. పాస్ బుక్ జిరాక్స్ తీసుకోరావాలని. మరియు ఒక బస్తా యూరియా 270 రూపాయలు ఖరీదు ఉంటుందని సి ఓ. ఎస్ శ్రీనివాసులు తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ యూరియా అందుబాటులో ఉండేలా చూస్తామని చైర్మన్ తెలిపారు

## ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్ 3"0



శ్రీకాళహస్తి ,పెన్ పవర్ , డిసెంబర్ 5 ?:శ్రీకాళహస్తి రూరల్ మండలం ముచ్చువోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు ఉపాధ్యాయులతో స్వఛరేద సంస్థ సభ్యులతో ఘనంగా మెగా పేరెంట్స్ డే నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవిలు మాట్లాడుతూ విద్యార్థుల అభివ ృద్ధి కోసం ప్రభుత్వము పాఠశాలల్లో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి మౌలిక వసతులు పాఠశాల కావలసిన విద్యాసామగ్రి క్రీడా సామగ్రి అందిస్తున్నారని మధ్యాహ్న భోజనం డొక్కా సీతమ్మ నాణ్యమైన భోజనం తల్లికి వందనం విద్యార్థులకు రాధాక ృష? విద్యా కిట్లు బుక్స్ బ్యాగులు బూట్లు అందిస్తున్నారని తల్లికి వందనం తల్లుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నారని పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికతో ప్రణాళిక బద్ధంగా విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధం చేసి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు 100% ఉత్తీర?త రాబట్టేందుకు విద్యార్థులకు రేపటి నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తల్లిదండ్రులకు తెలియజేశారు. తల్లిదండ్రులకు విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ నైపుణ్యాలతో కూడిన విద్య బాలికలకు సంరక్షణ నైతిక విలువలతో కూడిన అంశాలు పాఠశాలల్లో డ్రగ్స్ నివారణ పై అవగాహన స్పోర్ట్స్ కిట్ లైబ్రరీ సైన్స్ ల్యాబ్ సౌకర్యాలు గురించి వివరించారు. అనంతరం ప్రగతి స్వఛరేద సంస్థ ఏర్పాటు చేసిన స్టెమ్ సైన్స్ ల్యాబ్ తల్లిదండ్రులు సందర్శించి తమ పిల్లలకు సైన్స్ పరంగా ఎన్నో సాంకేతిక అంశాలు ఈ ల్యాబ్ ద్వారా అందుకుంటున్నారని ప్రగతి సంస్థ నిర్వాహకులు కేవీ రమణ ను అభినందించారు పిల్లలతో పాటు తల్లిదండ్రులకు ప్రత్యేకంగా భోజనం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ కన్వీనర్ చంద్రశేఖర్ కో కన్వీనర్ రామచంద్ర ఉపాధ్యాయులు డాక్టర్ శర్మ నరసింహులు నాగరాజు పాఠశాల కమిటీ సభ్యులు దాతలు ప్రజాప్రతినిధులు నరసింహులు మురళీ కృషా?రెడ్డి ముని రామయ్య స్వప్న విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.'

## వయోవృద్ధుల పోషణ, డిజిటల్ మోసాల నియంత్రణకు చట్టాలు సవరించాలి



తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 5

తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి శుక్రవారం పార్లమెంట్‌లో వయోవ ృద్ధుల గౌరవప్రద జీవనం, డిజిటల్ యుగంలో వినియోగదారుల రక్షణ కోసం రెండు కీలక ప్రైవేట్ మెంబర్ బిల్లులు ప్రవేశపెట్టారు. మారుతున్న సామాజిక, సాంకేతిక పరిస్థితులను ద ృష్టిలో ఉంచుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచనలతో బిల్లులో పలు సవరణలు సూచించినట్లు ఎంపీ తెలిపారుఈ క్రమంలో మొదటగా వినియోగదారుల రక్షణ సవరణ బిల్లు, 2025 ప్రవేశ పెట్టారు. ఆన్‌లైన్ మోసాలు, దుర్వినియోగాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, వినియోగదారులకు తెలియకుండా అదనపు ఛార్జీలు వసూలు చేయడం, ఏఐ అల్గారిథమ్‌లతో నిర?యాలను ప్రభావితం చేయడం, ధరలు పెంచడం వంటి చర్యలను అన్యాయ వాణిజ్య విధానాలుగా పరిగణించాలని ప్రతిపాదించారు. అలాగే ఆన్‌లైన్ సబ్‌స్క్రిప్షన్‌ల రద్దు ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు. అనంతరం తల్లిదండ్రులు, వయోవ ృద్ధుల సంరక్షణ సవరణ బిల్లు, 2025 ప్రవేశపెట్టారు. వయోవ ృద్ధుల భరణంపై ఉన్న గరిష్ట పరిమితిని తొలగించడం, పిల్లల ఆదాయం, వయోవ ృద్ధుల అవసరాల ఆధారంగా ట్రిబ్యునల్ భరణం నిర?యించే అవకాశం కల్పించడం, వ ృద్ధులను నిర్లక్ష్యం చేస్తే ఆరు నెలల జైలు లేదా లక్ష రూపాయల జరిమానా విధించడం వంటి నిబంధనలు ఇందులో ఉన్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ఈ సవరణలు వయోవ ృద్ధుల సంక్షేమం, డిజిటల్ వాణిజ్యంలో పారదర్శకతకు దోహదం చేస్తాయని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తు కోసమే ప్రభుత్వం కృషి



పలమనేరు,పెన్ పవర్, డిసెంబరు 4,:విద్యార్థుల భవిష్యత్తు కోసమే ప్రభుత్వం ఎల్లప్పుడూ క ృషిచేస్తోందని గంగవరం మండల టీడీపీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కార్యక్రమం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల నందు నిర్వహించారు. ఈసందరరేగా ఆయన మాట్లాడుతూ..గతంలో ఎప్పుడూ లేనట్లుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎన్నో రకాలుగా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని, అలాగే విద్యార్థుల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానిక ి,ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి, విద్యార్థుల చదువు మరియు నడవడికపై చర్చించుకొనే కార్యక్రమం ఎంతో మంచి పరిణామమని ఆయన అన్నారు. ఇందులో మండల విద్యాశాఖాధికారి వేణుగోపాల్ రెడ్డి,ప్రధానో పాధ్యాయులు చెంగల్ రెడ్డి,కమిటీ చైర్మన్ వరలక్ష్మి,మండల టీడీపీ కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, సింగల్ విండో చైర్మెన్ ప్రసాద్ నాయుడు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రవి,ఐటీడీపీ అధ్యక్షులు యుగంధర్ నాయుడు,బీజేపీ నాయకులు శ్రీనివాసులు సీనియర్ నాయకులు ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధిత గిరిజన కుటుంబానికి రెడ్ క్రాస్ సహాయం

కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )డిసెంబర్ 5:అల్లూరు మండలం సింగపేట చెలిక సంఘానికి చెందిన ఏకుల చిన చెంచయ్య, వెంకమ్మ దంపతుల ఇల్లు ఇటీవల అగ్నిప్రమాదానికి గురైంది. అసోసియేషన్ ఫర్ ది రూరల్ డెవలప్మెంట్ (ఏఆర్ డి ) సంస్థ వ్యవస్థాపకులు బషీర్ సూచన మేరకు వారికి రెడ్ క్రాస్ తక్షణ సహాయం అందజేశారు. నూతన దుస్తులు, దుప్పట్లు, వంటపాత్రల సెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ విపత్తు నిర్వహణ విభాగం కన్వీనర్ జనిగర్ల మనోహర్, రెడ్ క్రాస్ బాధ్యులు డి రవిప్రకాష్, కె హరినారప రెడ్డి, బెజవాడ ప్రసన్నకుమార్, బియస్ ప్రసాద్ పాల్గొన్నారు



# ఆదర్శ ప్రాథమిక పాఠశాల మెగా పేరెంట్ టీచర్ 3.0



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 5. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు17వ వార్డు లోని మండల ప్రజా పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు మెగా పేరెంట్ టీచర్ సమావేశము జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ వైష?వి టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తా శ్రీనివాసులు మరియు టిడిపి నాయకులు ఎం వి శేషయ్య కాసా శ్రీనివాసులు రామిశెట్టి రమణమ్మ దొడ్ల కోదండరామిరెడ్డి తాళ్ల స్వామి సుభాహాని ఎంఈఓ 2 పివి రత్నం సార్ ఎస్ఎంసి చైర్మన్ పూల దివ్య మరియు తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి జొన్నవాడ కృష్ణమోహన్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివ ృద్ధికి చేస్తున్న క ృషిని వివరించడం జరిగింది. విద్యార్థుల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తని వచ్చిన వక్తలు తెలియజేశారు. తల్లికి వందనం పేరుతో మరియు సర్వేపల్లి రాధాక ృష?న్ విద్యామిత్ర పేరుతో విద్యార్థులకు నగదు మరియు పాఠ్యపుస్తకాలు అందజేస్తుందని తెలిపారు

# ఐలవ్ కావలి' ఐకాన్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్, హిమాన్షు శుక్లా...

కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) డిసెంబర్-5:కావలి పట్టణంలోని 'ఐ లవ్ కావలి' ఐకాన్ సెంటర్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్యే కావ్య క ృషా?రెడ్డి తో కలిసి సందర్శించారు. కావలి పట్టణం నడిబొడ్డున ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన సెలో ెసెంటర్‌ను పరిశీలించారు. గ్యాలరీలో ఏర్పాటు చేసిన దేశభక్తి నాయకుల చిత్రపటాలు, కావలి మాజీ ఎమ్మెల్యేల ఫోటో గ్యాలరీ, అలాగే 100 అడుగుల జాతీయ జెండాను వీక్షించారు. ఐకాన్ సెంటర్ ప్రత్యేకతలను, ఆకర్షణీయంగా రూపొందించిన డిజైన్‌ను ఎమ్మెల్యే ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే కావ్య క ృషా?రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి సెలో ెదిగారు. "కావలి హ ృదయంలో అందంగా, దేశభక్తి భావాలకు నాంది పలికే విధంగా ఈ ఐకాన్ సెంటర్ ఏర్పాటు చేయడం నిజంగా అదు తేం" అని కావలి ప్రజలకు గర్వకారణంగా నిలుస్తున్న ఈ ఐకాన్ సెంటర్ ఉందని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే కావ్య క ృషా?రెడ్డి అభినందించారు.




# 3.0 మెగా పేరెంట్ టీచర్



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 5.:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని డి ఎల్ ఎన్ ఆర్ హై స్కూల్ మరియు గర్ల్స్ హైస్కూల్ నందు నిర్వహించినటువంటి మెగా పేరెంట్-టీచర్ 3.0 మీటింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి మోర్ల సుప్రజ మురళి గారు... ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ గారు మాట్లాడుతూ పిల్లలందరూ ప్రతిరోజు కూడా స్కూల్ కి హాజరు అవ్వాలని, బాగా చదువుకొని, మంచి ఉద్యోగం సంపాదించి, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకొని రావాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సాయంత్రం స్కూలు అయ్యాక పిల్లలు ఇంటికి వచ్చాక వాళ్లతో ఈరోజు స్కూల్లో ఏమి జరిగింది, ఉపాధ్యాయులు ఏం చెప్పారు, మీకు ఏమైనా స్కూల్లో సమస్యలు ఉంటే మీ యొక్క ఉపాధ్యాయులకు తెలియజేయాలని, చైర్ పర్సన్ గారు పిల్లలు యొక్క తల్లిదండ్రులకు తెలియజేశారు.. అంతేకాకుండా స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన పిల్లలకు ఎటువంటి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్ ఇవ్వకూడదని, ఒకవేళ సెల్ ఫోన్ ఇచ్చిన దానిని చదువుకోసమే వినియోగించాలని, తెలియజేశారు.... గౌరవనీయులైన కోవూరు శాసన సభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి జన్మదిన సందరరేగా వి పిఆర్ అభిమానులు కోవూరు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ కూడా పదవ తరగతి పరీక్ష ఫీజును కట్టడం జరిగిందని, దానికి విపిఆర్ అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. చైర్ పర్సన్ గారు.. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి తో పాటు డీఎల్ఎన్ ఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆర్ రాఘవయ్య

## ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్.

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో.



కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) డిసెంబర్ 5

కావలి రూరల్ మండలంలోని సర్వాయిపాలెం జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన 3.0 మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులతో సంబంధిత ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతిని గురించి వివరించడం జరిగింది. అనంతరం ప్రధానోపాధ్యాయులు తోట. వెంకటేశ్వర్లు పాఠశాల విద్యా పురోగతిపై నివేదిక సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులు వందరోజుల కార్యాచరణ ప్రణాళికను అనుసరించి %వా.నా.జ%. పరీక్షలకు సిద్ధం కావాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ %చీ%. మాధవరావు, ఎంపీటీసీ జంపాని శ్రీనివాసులు,పి హెచ్ సి డాక్టర్ డిడిప్యా రెడ్డి, పంచాయతి సెక్రెటరి రామక ృష?, వెలో ెర్ అసిస్టెంట్ రామిరెడ్డి, ఎస్ఎంసి మెంబెర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు నాన్-టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన ఎరువులు బయోమెట్రిక్ ద్వారానే విక్రయించాలి



పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 5,:రైతులకు నాణ్యమైన ఎరువులు బయోమెట్రిక్ ద్వారానే విక్రయించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీకృష సూచించారు. శుక్రవారంవ్యవసాయ డివిజన్ పరిధిలోని పలమనేరు, బైరెడ్డిపల్లి, వి.కోట, శాంతిపురం,రామ కుప్పం,కుప్పం, గుడుపల్లి మండల వ్యవసాయశాఖా ధికారులకు,వ్యవసాయ విస్తరణ అధికారులకు, ప్రక ృతి వ్యవసాయ సిబ్బందికి మరియు విత్తనాలు,ఎరువులు పురుగు మందుల డీలర్లకు రబీ ప్రణాళికపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ.. ఎరువులను బయోట్రిక్ విధానం ద్వారా అందజేయాలని, విక్రయదారులకు సూచిస్తూ,భౌతిక నిల్వలు ఆన్లైన్ నిల్వలు సమానంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని ఉద్దేశిస్తూ.. రైతులకు ప్రక ృతి వ్యవసాయం వైపు ఆసక్తిచూపేలా ప్రదర్శనా క్షేత్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రబీలో బావులు,బోర్ల కింద రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా చూడాలని కూడా ఆయన అధికారులకు సూచించారు. ఇందులో సహాయ వ్యవసాయ సంచాలకులు సావిత్రి, పలమనేరు వ్యవసాయ శాఖ అధికారిని సంధ్య మరియు 7మండలాల కు చెందిన అధికారులు పాల్గొన్నారు.


## సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయండి

### జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ గుప్తా పిలుపు



పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 5, :సిఐటియు అఖిలభారత 18వ మహాసభల పోస్టర్ను శుక్రవారం ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల యందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ గుప్తా మాట్లాడుతూ.. సిఐటియు అఖిలభారత 18వ మహాసభను విశాఖపట్నంలో ఈనెల 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు నిర్వహిస్తారని అన్నారు. కావున చిత్తూరు జిల్లాలోని కార్మికులు, కర్షకులు,రైతులు,ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల సందర ోంగా జిల్లాలో జెండా ఆవిష్కరణలు ప్రదర్శనలు సాంస్కృతి కార్యక్ర ్మాలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కావున అందరూ ఈబహిరంగ సభకు విచ్చేసి విజయ వంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమం లో మండల కార్యదర్శి సావిత్రి, జయంతి,రాజా పారిశుద్ధ కార్మికుల అధ్యక్షులు బుజ్జమ్మ, కార్యదర్శులు లోకేష్, నారాయణమ్మ,గీత, లతా, శ్యామల, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు

## స్క్రబ్ టైఫస్ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి ఎంపీ గురుమూర్తి



తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 5

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో స్క్రబ్ టైఫస్ కేసులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు, వైద్య శాఖ అత్యంత అప్రమత్తంగా ఉండాలని తిరుపతి ఎంపీ మ ద్దిల గురుమూర్తి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ అత్యధికంగా నమోదవుతున్న ఆందోళనకు కూడా కేసులు పెరుగుతున్నాయి కావున ఈ వ్యాధిని నిర్లక్ష్యంప్రతి ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షా సదుపాయాలు, అవసరమైన మందులు సమ ృద్ధిగా ఉండేలా వైద్య శాఖ తక్షణం చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారులకు పిలుపునిచ్చారు.

# పవన్ ఫ్యూచర్ ప్లాన్స్...

**కాకినాడ, డిసెంబర్ 5, పెన్ పవర్:** కూటమిలో ఆయనే కీలకం. ముగ్గురు మంత్రులు, 21 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు. ఇప్పుడు ఆయన బలం ఇదే. రాబోయే రోజుల్లో రాజకీయంగా ఇంకా బలపడాలనుకుంటున్న సేనాని..తన సైన్యం బలాన్ని మరింత పెంచుకునే పనిలో పడ్డారు. అందుకోసం ఏకంగా ఫైవ్ పాయింట్ ఫార్ములా రెడీ చేశారట. గల్లీ టు ఢిల్లీ..లోకల్ టు లోక్‌సభ వరకు..పార్టీకి ఓ స్ట్రక్చర్ ఉండేలా కమిటీల ఏర్పాటుకు రెడీ అయ్యారట.అధికారంలో ఉన్నామని రిలాక్స్ అవడం లేదు. తాను పని చేస్తున్నారు. పార్టీని బలోపేతం చేయాలని కలలు కంటున్నారు. పది కాలాల పాటు జనసేన పార్టీ ఉండేలా.. స్పెషల్ మాస్టర్ ప్లాన్ రెడీ చేస్తున్నారట ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్. పార్టీకి బలమైన పునాదులు వేసే దిశగా..గ్రామ స్థాయి నుంచి లోక్‌సభ ఎంపీ వరకు..అన్ని స్థాయిల్లో బలమైన కమిటీల ఏర్పాటుకు మిషన్ స్టార్ట్ చేయబోతున్నారట.కూటమిగా పవర్‌లోకి వచ్చి 15 నెలలు అయిపోతున్న టైమ్‌లో ఫ్యూచర్ పాలిటిక్స్‌పై ఫోకస్ పెట్టారు. తనతో సహా గెలిచిన 21 మంది ఎమ్మెల్యే సీట్లను, రెండు పార్లమెంట్ స్థానాలను తిరిగి నిలబెట్టుకోవడంతో పాటు..రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో క్యాడర్, లీడర్ల బలోపేతం కోసం స్పెషల్ యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నారట. గ్రామ, మండల, నియోజకవర్గాల వారీగా ఐదుగురు సభ్యులతో కూడిన ఫైవ్ మెన్ కమిటీలు వేసేందుకు సిద్ధమవుతున్నారట పవన్. ఈ కమిటీ ఇటు జనసేన పార్టీ కోసం పని చేయడంతో పాటు..అటు అభివృద్ధి కోసం తమవంతు ప్రయత్నం చేసేలా రూపకల్పన చేస్తున్నారట.జనసేన క్యాడర్, లీడర్లు..పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. అభివృద్ధిలో, మౌలిక వసతుల ఏర్పాటులో క్రియాశీలకంగా పనిచేసేలా క్యాడర్, లీడర్లను మోటివేట్ చేస్తూ వస్తున్నారు పవన్. అందులో భాగంగా ఐదుగురు సభ్యుల కమిటీని తెరమీదకు తెచ్చారట. గ్రామ, మండల, శాసనసభ, లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిల్లో ఐదుగురు సభ్యులతో కమిటీలు వేస్తామంటున్నారు. ఈ కమిటీ పార్టీ కార్యక్రమాల నిర్వహణతో పాటు అభివృద్ధి పనుల్లోనూ పాల్గొనేలా చేయాలని భావిస్తున్నారు. ప్రతి కమిటీలోనూ మహిళల ప్రాతినిధ్యం తప్పనిసరి అని, ఒకరు లేదా ఇద్దరు వీర మహిళలకు చోటు కల్పించాలని అనుకుంటున్నారుపిఠాపురం నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా ఐదుగురు సభ్యులతో కమిటీ వేయగా..ఆ కమిటీ పనితీరును పరిశీలించాక..మిగతా అన్ని ప్రాంతాల్లో కమిటీలు వేయాలని పవన్ డిసైడ్ అయ్యారట. సేమ్‌టైమ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, వివాదాల పరిష్కారానికి కూడా..కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ వింగ్‌ను కూడా ఏర్పాటు చేయబోతున్నారట.పైలెట్ ప్రాజెక్టుగా మొదట ఐదుగురు సభ్యుల కమిటీని పిఠాపురం నుంచి ప్రారంభించారు. పిఠాపురంలో ఆరు నెలల పాటు పరిస్థితులను గమనించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఇదే విధంగా పార్టీని బలోపేతం చేసేందుకు నేతలకు ప్రత్యేక బాధ్యతలను అప్పచెప్పినట్లు సమాచారం. పిఠాపురం మోడల్‌ను త్వరలో మిగతా నియోజకవర్గాల్లో కూడా అమలు చేయబోతున్నారట. ఫ్యూచర్ బేస్డ్ పొలిటికల్ ప్లాన్స్‌లో భాగంగా పార్టీ స్ట్రక్చర్‌పై పవన్ పెడుతున్న ఫోకస్ ఇంట్రెస్టింగ్‌గా మారింది. పిఠాపురం ఎమ్మెల్యేగా ఉన్న ఆయన..తన సీటును పదిలం చేసుకునేందుకు పార్టీకి బలమైన పునాదులు వేసేలా ప్లాన్ స్టార్ట్ చేశారటగోదావరి జిల్లాలను తన రాజకీయ క్షేత్రానికి కేంద్రంగా మార్చుకునేలా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడున్న బలం చెక్కుచెదరకుండా ఉండాలంటే..భవిష్యత్‌లో పార్టీ ఇంకా బలపడి ఎదగాలంటే..ప్రజలకు మరింత దగ్గర కావాలన్నది పవన్ వ్యూహమంటున్నారు. అందుకే ఫైవ్ మెన్ కమిటీలను ఏర్పాటు చేసే ఆలోచనకు శ్రీకారం చుట్టారట. పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు మాస్టర్ స్కెచ్ రెడీ చేస్తున్నారట పవన్. పంచసూత్ర ద్వారా పవన్ పార్టీని ఎలా బలోపేతం చేస్తారో..ఆ కమిటీలు పార్టీ యాక్టివిటీని, డెవలప్‌మెంట్‌ను ఎలా బ్యాలెన్స్ చేస్తాయో చూడాలి

# ఐ ప్యాక్... ప్యాచప్...

**విజయవాడ, డిసెంబర్ 5, పెన్ పవర్:** : బీహార్ ఫలితం దేశంలో చాలా రాజకీయ పార్టీలకు ఒక సంకేతాలు ఇచ్చినట్లు అయింది. అక్కడ బిజెపి, జెడియు గెలుపు.. ఆర్జెడి, కాంగ్రెస్ ఓటమిని పక్కన పెడితే.. ప్రశాంత్ కిషోర్ ఓడిపోయిన తీరుతోనే దేశం యావత్తు ఆసక్తిగా చూసింది. ఈ ప్రశాంత్ కిషోర్ యేనా ఇప్పటివరకు రాజకీయ పార్టీలను గెలిపించింది? అంటూ విశ్లేషించే దాకా పరిస్థితి వచ్చింది. అయితే రాజకీయ వ్యూహకర్తలంటే కొంచెం సాంకేతికతను జోడించి.. రాజకీయ వ్యూహాలు చేయడమా అనే ప్రశ్న ఎదురవుతోంది. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రశాంత్ కిషోర్ ప్రవేశంతోనే రాజకీయ వ్యూహకర్తల శకం ప్రారంభం అయింది. ఇప్పుడు ఆయన ఓటమితోనే అదే రాజకీయ వ్యూహకర్తల ముగింపు మొదలవుతుందని అంచనాలు ఉన్నాయి. సరిగ్గా ఇటువంటి సమయంలోనే ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక నిర?యానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఏపీలో రుషిరాజ్ సింగ్ నేతృత్వంలోని ఐపాక్ టీం సేవలకు స్వస్తి పలకనున్నట్లు సమాచారం. గతంలో ప్రశాంత్ కిషోర్ ఐప్యాక్ టీంకు సారథ్యం వహించగా.. ఆయన బీహార్ ఎన్నికల వైపు వెళ్లడంతో ఆ బాధ్యతలను రుషిరాజ్ సింగ్ చూసుకున్నారు. కానీ ఇప్పుడు ప్రశాంత్ కిషోర్ ఓటమితో వ్యూహకర్తలకు వందల కోట్ల రూపాయలు అనవసరంగా పోశామన్న బెంగ వైసీపీ నాయకత్వంలో ఉన్నట్లు తెలుస్తోంది.2017లో జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసే సమయంలో ప్రశాంత్ కిషోర్ వైసిపి వ్యూహకర్తగా నియమింపబడ్డారు. అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి విపరీతమైన ఆదరణ ఉండేది. ప్రజల్లో విపరీతమైన సానుభూతి కూడా ఉండేది. ఆ పై ఒక్కసారి ఓడిపోయారన్న సానుభూతి కూడా ప్రజల్లో మిక్కిలిగా ఉండేది. ఆ సమయంలో పాదయాత్ర చేస్తే జనాదరణ విపరీతంగా వచ్చింది. దానికి ప్రశాంత్ కిషోర్ టీం పబ్లిసిటీ తోడైంది. అది మొదలు ప్రశాంత్ కిషోర్ వ్యూహాలు బాగానే పనిచేసాయి. ఆయన సొంత రాష్ట్రం లో రాజకీయాలు చేసేందుకు వ్యూహకర్త పదవి నుంచి తప్పుకున్నారు.రుషిరాజ్ సింగ్ కు ఆ బాధ్యతలు కట్టబెట్టారు. అయితే ఐదేళ్లపాటు వైసీపీ కోసం పనిచేసిన ఐపాక్ టీం పట్ల పూర్తి నమ్మకం పెట్టుకున్నారు జగన్. వారిచ్చిన నివేదికలనే నమ్ముకున్నారు. పార్టీ నేతలు వద్దని వారించినా వినలేదు. అయితే ఇప్పుడు ప్రశాంత్ కిషోర్ అనే వ్యూహకర్త ఓడిపోవడంతో జగన్మోహన్ రెడ్డికి తత్వం బోధపడిందట.అయితే ప్రశాంత్ కిషోర్ లేకపోవడం వల్లే జగన్మోహన్ రెడ్డికి మొన్నటి ఎన్నికల్లో ఓటమి అని అంతా భావించారు. దీనికి తోడు ప్రత్యేక హెలికాప్టర్లో చంద్రబాబు ఇంటికి వచ్చి విందు కూడా చేశారు. ఆయన ఇచ్చిన సలహాలతోనే ముందుకెళ్లడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది అని టిడిపి శ్రేణులు అంచ నాకు వచ్చాయి. అయితే బీహార్లో ఆయన ఓడిపోవడంతో ఇప్పుడు తెలుగు రాజకీయ పార్టీల్లో ఒక రకమైన చేంజ్ కనిపిస్తోంది. పార్టీలకు ప్రజాభిమానం ఉంటే గెలుపు.. ప్రజా వ్యతిరేకత ఉంటే ఓటమి ఖాయమని.. అనవసరంగా వ్యూహకర్తల చేతుల్లో వందల కోట్లు పెట్టి చేతులు కాల్చుకోవడం అనేది మంచి పద్ధతి కాదని నేతలు అభిప్రాయపడుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రశాంత్ కిషోర్ ను తెచ్చుకున్న.. తెలుగుదేశం పార్టీకి పీకే సలహాలు లేకపోయినా ఫలితం అలానే వచ్చేదట. ఎంతటి ప్రశాంత్ కిషోర్ అయినా ప్రజల మనసును మార్చలేరు కదా. కేవలం వ్యూహకర్త అంటే ఏవేవో లెక్కలు చెప్పడమే తప్పించి మరొకటి కాదన్న అభిప్రాయం కూడా ఉంది.

# ఏపీలో పెరగనున్న 50 నియోజకవర్గాలు

**నెల్లూరు, డిసెంబర్ 5, పెన్ పవర్:** ఏపీలో పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలు పెరగనున్నాయి. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఏపీ విభజన సమయంలోనే తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుందని చెప్పుకొచ్చారు. అయితే విభజన జరిగి పదేళ్లు దాటుతున్న ఇంతవరకు నియోజకవర్గాల సంఖ్య పెరగలేదు. దీనికి కారణం జనగణన, కుల గణన జరగకపోవడమే. అయితే వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి జనగణన ప్రారంభం కానుంది. 2027 ఫిబ్రవరి వరకు కొనసాగనుంది. అటు తరువాత కుల గణన మొదలుకానుంది. రిజర్వేషన్ల అంశము ఒక కొలిక్కి రానుంది. అప్పుడే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తవుతుంది. 2029 నాటికి నియోజకవర్గాల పునర్విభజన పూర్తి చేసి ఎన్నికలకు వెళ్లాలన్నది కేంద్ర ప్రభుత్వ ప్రణాళికగా తెలుస్తోంది.ఏపీలో దాదాపు 50 అసెంబ్లీ నియోజకవర్గాలు పునర్విభజనలో పెరగనున్నాయి. ప్రతి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో రెండు అసెంబ్లీ సీట్లు పెరిగే పరిస్థితి కనిపిస్తోంది. తద్వారా ఇప్పుడు ఉన్న 175 అసెంబ్లీ సీట్లకు గాను.. అదనంగా మరో 50 సీట్లు పెరుగుతాయి. 225 అసెంబ్లీ స్థానాలతో ఏపీ శాసనసభ కొలువుదీరనుంది. 294 అసెంబ్లీ స్థానాలతో పటిష్టమైన స్థితిలో ఉండేది ఉమ్మడి ఏపీ. 42 పార్లమెంట్ స్థానాలు ఉండేవి. తెలంగాణ విభజనతో ఆ రాష్ట్రానికి 117 అసెంబ్లీ సీట్లతో పాటు 17 పార్లమెంట్ స్థానాలు దక్కాయి. ఏపీకి మాత్రం 175 అసెంబ్లీ సీట్లతో పాటు 25 పార్లమెంట్ స్థానాలు మిగిలాయి. పునర్విభజనతో ఏపీతోపాటు తెలంగాణలో సైతం సీట్లు పెరుగుతాయి.చివరిసారిగా 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. అప్పుడు కేంద్రంలో యూపీఏ అధికారంలో ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టింది. ఆ సమయంలో పునర్విభజన జరగడంతో అధికార కాంగ్రెస్ పార్టీకి లాభించింది. అప్పట్లో టిడిపికి బలమైన నియోజకవర్గాలను అడ్డగోలుగా చీల్చారు. రిజర్వేషన్లను సైతం మార్చేశారు. అయితే పునర్విభజన ఎప్పుడు జరిగినా అధికార పార్టీకి ప్రయోజనమే. పైగా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామి. ఆపై బిజెపి సైతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉంది. పైగా మూడు పార్టీలు 2029 ఎన్నికల్లో కలిసి వెళ్లేందుకు నిర?యం తీసుకున్నాయి. దీంతో సహజంగానే సీట్ల సంఖ్య పెరిగితే కూటమిలో అభ్యర్థులకు సర్దుబాటు చేయడానికి వీలుంటుంది. అయితే అధికార పార్టీలో సర్దుబాటు కాని వారు అసంతృప్తితో ఉంటారని.. వారంతా తమ వైపు వస్తారని అంచనా వేస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.

# మాజీ మంత్రులకు చెక్...

**విజయవాడ, డిసెంబర్ 5, పెన్ పవర్:**
వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ పూర్తి ఫోకస్ పెట్టారు. అయితే ఆయన ఇప్పుడు కొందరు మాజీ మంత్రుల విషయంలో కఠినంగా ఉన్నారు. పాత స్థానాలు ఇచ్చే అవకాశం లేదని.. తాను సూచించిన చోటకు వెళ్లాల్సిందేనని తేల్చి చెబుతున్నారు. అయితే ఇదివరకు పరిస్థితి ఉంటే అధినేత చెప్పిన మరుక్షణం వెళ్లేవారు. కానీ ఆయన మాజీ ముఖ్యమంత్రి అయ్యారు. ఆపై క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తాము వెళ్లలేమని మాజీ మంత్రులు మొండికేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ముందు ఇలానే చెప్పి పంపించారని.. ఇప్పుడు కూడా మాపై ప్రయోగాలు ఏంటి అని మాజీ మంత్రులు అధినేతను ప్రశ్నిస్తున్నారు. ఇలా అయితే పార్టీలో కొనసాగలేమని చెబుతున్నారు. అయితే ఈ పరిస్థితి ఎదుర్కొంటున్న మాజీ మంత్రులు కూటమి పార్టీల్లో చేరలేరు. ఎందుకంటే వీరంతా అధినేత జగన్మోహన్ రెడ్డికి వీర విధేయులు. ప్రత్యర్థులపై చెలరేగిపోయేవారు. అందుకే వీరిని తీసుకునేందుకు ఏ పార్టీ కూడా ముందుకు రావడం లేదు. వైసీపీలో ఉండలేక వీరంతా రాజకీయ సన్యాసం చేసుకునేందుకు సిద్ధపడుతున్నారని తెలుస్తోంది.నెల్లూరు అంటే గతంలో గుర్తుకొచ్చే పేరు అనిల్ కుమార్ యాదవ్. అటువంటి అనిల్ ఇప్పుడు నెల్లూరు జిల్లాలో అనామకుడు. కనీసం పరిగణలో కూడా లేరు. రెండుసార్లు నెల్లూరు సిటీ నుంచి గెలిచిన ఆయన మొన్నటి ఎన్నికల్లో నరసాపురం ఎంపీ స్థానానికి పోటీ చేసి దారుణంగా ఓడిపోయారు. ఆయన ఇప్పుడు తిరిగి నెల్లూరు సిటీని కోరుకుంటున్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం రకరకాల పేర్లు చెప్పి అక్కడకు వెళ్లాలని సూచిస్తున్నారు. అటు ప్రకాశం, ఇటు గుంటూరులో సీట్లు ఇస్తామని చెబుతుండడంతో చాలా ఆవేదనతో ఉన్నారు అనిల్ కుమార్ యాదవ్. నెల్లూరు సిటీ ఇస్తే రాజకీయాలు చేస్తా.. లేకుంటే మానుకుంటా అన్నట్టు ఉన్నారు పక్క రాష్ట్రంలో వ్యాపారాలు చేసుకుని అప్పుడప్పుడు వచ్చి రాజకీయ విమర్శలు



చేసి వెళ్లిపోతున్నారు.మరో మాజీ మంత్రి విడదల రజిని పరిస్థితి కూడా అలానే ఉంది. 2019 ఎన్నికలకు ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి చిలకలూరిపేట టికెట్ కొట్టేశారు. ఎమ్మెల్యే అయిపోయారు కూడా. తరువాత మంత్రి అయ్యారు. ఒక సిట్టింగ్ మంత్రిగా ఉంటూ ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని చెప్పి జగన్ ఆమెను గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి పంపించారు. అయితే అక్కడ ఆమె దారుణంగా ఓడిపోయారు. తిరిగి చిలకలూరిపేట వచ్చి రాజకీయాలు చేసుకుంటున్నారు. కానీ ఆమెను ఇప్పుడు రేపల్లె వెళ్ళమంటున్నారు జగన్మోహన్ రెడ్డి. ఉంటే చిలకలూరిపేటలో రాజకీయం చేస్తాను తప్ప తాను రేపల్లె వెళ్లను అని తేల్చేస్తున్నారు రజని. ఆమె కూడా కూటమి పార్టీలో చేరలేక రాజకీయ సన్యాసమే శరణ్యం అని భావిస్తున్నారు. అయితే ఒక్క ఇద్దరు మాజీ మంత్రులే కాదు. అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్, జోగి రమేష్ లాంటి వారు సైతం ఇష్టం లేని నియోజకవర్గాల్లోనే కొనసాగుతున్నారు. అయితే ఇక్కడ ఒకటి గమనించుకోవాలి. ఈ నేతలంతా జగన్మోహన్ రెడ్డికి అత్యంత విధేయులే. విధేయత చూపిన వారికి నచ్చిన పని చేయాలే కానీ.. ఇలా తమపై ప్రయోగం చేయడం ఏంటనేది వీరి వాదన

# సీతారాం... రాం...రాం...

**శ్రీకాకుళం, డిసెంబర్ 5, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రస్తుతం సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోయినట్లుంది. అప్పడప్పుడు కనిపిస్తున్నారు. కనీసం తన నియోజకవర్గమైన ఆముదాల వలసలో జరుగుతున్న పరిణామాలపై కూడా తమ్మినేని సీతారాం స్పందించకపోతుండటంపై వైసీపీ హైకమాండ్ అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. సీనియర్ నేతగా ఆయన రాష్ట్ర వ్యాప్త సమస్యలపై ఉద్యమించాల్సిన తరుణంలో కనీసం ఆముదాల వలస పరిణామాలపై కూడా స్పందించకపోవడం పై వైసీపీ నాయకత్వం సీరియస్ గా ఉంది. గతంలో ఐదేళ్ల పాటు స్పీకర్ గా ఉన్న తమ్మినేని సీతారం మొన్నటి ఎన్నికలలో ఓటమి పాలయిన ఉత్తరాంధ్రలో కీలకనేత తమ్మినేని సీతారాం సైలెంట్ గా మారడం సహించలేకపోతున్నారు.తమ్మినేని సీతారాం గత కొద్ది రోజుల నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. తమ్మినేని సీతారాం రాజకీయ ప్రస్థానం తెలుగుదేశం పార్టీ నుంచి ప్రారంభమయింది.

తర్వాత ఆయన 2008లో ప్రజారాజ్యం పార్టీలో చేరారు. 2009 ఎన్నికలలో పోటీ చేసి ఓటమి పాలయిన అనంతరం తిరిగి ఆయన తెలుగుదేశం పార్టీలో చేరారు.అయితే వైసీపీ ఆవిరాపేం తర్వాత తమ్మినేని సీతారాం వైసీపీలో చేరారు. 2014లో ఆముదాల వలస నుంచి పోటీ చేసినా ఓటమి పాలయ్యారు. 2019 ఎన్నికలలో గెలిచి వైసీపీ అధికారంలోకి రావడంతో స్పీకర్ గా పనిచేశారు. ఐదేళ్ల పాటు ఆయన ఏపీకి స్పీకర్ గా బాధ్యతలను నిర్వర్తించారు. రాజకీయాల్లో ఓటములు సహజం. ఓడిపోయినంత మాత్రాన పార్టీని వదిలేసుకుంటే ఎలా? అన్న ప్రశ్న క్యాడర్ నుంచి వస్తుంది.తమ్మినేని సీతారాంను ఆముదాలవలస ఇన్ ఛార్జి పదవి నుంచి తప్పించి శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ ఇన్ ఛార్జిగా జగన్ నియమించారు. 1999 నుంచి టీడీపీ నుంచి ఆముదాలవలస లో గెలిచిన తమ్మినేని సీతారాంకు తర్వాత ఎమ్మెల్యే కావాడానికి పదేళ్ల సమయం పట్టింది.

వైసీపీ నుంచి మూడు సార్లు టిక్కెట్ పొంది ఒక్కసారి మాత్రమే గెలిచారు. తమ్మినేని సీతారాం తన సమీప బంధువు టీడీపీ ఎమ్మెల్యే కూనరవికుమార్ పై కనీసం విమర్శలు చేయడానికి కూడా ఎందుకు వెనకడుగు వేస్తున్నారన్న అనుమానాలు అందరిలోనూ కలుగుతున్నాయి. అలాగని వైసీపీని వీడి వేరే పార్టీలో చేరే అవకాశం కూడా లేదు. ఎందుకంటే తమ్మినేని సీతారాంకు ఏ పార్టీ గేట్లు ఓపెన్ కావు. ఆ విషయం తెలిసి కూడా ఎన్నికలకు ముందు బయటకు వచ్చి చెలరేగిపోవాలని ఆయన చూస్తున్నాడేమోనన్న సెటైర్లు వినిపిస్తున్నాయి.

# ల్యాండ్ బ్యాంక్ కు ఎండ్ ఎప్పుడు

**విజయవాడ, డిసెంబర్ 5, పెన్ పవర్:**
చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకలా, రాకపోతే మరోలా ఉంటారన్నది అందరూ చెప్పే మాట. ప్రస్తుతం రాజధాని అమరావతి విషయంలో చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర?యాల వెనక అదృశ్య శక్తి ఏదో ఉందని అంటున్నారు. చంద్రబాబు నాయుడు ఇప్పటి నుంచి కాదు.. సహజంగానే 1995 నుంచి ఆయన ప్రభుత్వ రంగ సంస్థలకు వ్యతిరేకం. ప్రయివేటు సంస్థలతోనే వేగంగా అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్ముతారు. అందుకే ఆయన అధికారంలోకి రాగానే నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేశారన్నది మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు లాంటి వారు చెబుతున్న మాట. అందులో కొంత నిజమున్నా.. చంద్రబాబు ఆలోచనలు కూడా ఒకరకంగా కరెక్టేనని అనేవారు కూడా అనేక మంది ఉన్నారు. ప్రభుత్వ రంగంలో ఉండేవారు కష్టించి పనిచేయరని, అదే ప్రయివేటు రంగంలో అయితే ఎక్కువ కష్టపడటమే కాకుండా సంపద సృష్టిలో వారు వేగంగా స్పందిస్తారని భావిస్తారు. అందులో ఏ మాత్రం తప్పులేదు. అయితే రాజధాని అమరావతి విషయంలోనూ చంద్రబాబు దూర దృష్టితోనే భూములను తీసుకుంటున్నారంటున్నారు. ఎందుకంటే.. తొలినాళ్లలో భూములు తీసుకోకపోతే రాజధాని అమరావతి అభివృద్ధి చెందిన తర్వాత అక్కడ భూముల ధరలకు రెక్కలు వస్తాయి. అప్పుడు రైతులు కూడా ఇచ్చేందుకు అంగీకరించరు. అందుకే ముందుగానే అవసరానికి మించి ఎక్కువ కొనుగోలు చేసి ప్రభుత్వం వద్ద ఉంచుకుంటే అది అభివృద్ధికి దోహదపడుతుందని భావిస్తున్నారు. తన ఆలోచన పవన్ కల్యాణ్ ముందు ఉంచబట్టే ఆయన కూడా ఈ ప్రతిపాదనకు అంగీకరించారంటున్నారు.అందులో భాగంగానే తొలి దశలో 34 వేల ఎకరాలు రైతుల నుంచి సేకరించినా.. రెండో దశలో 16,666 ఎకరాలు తీసుకుంటున్నా.. మూడు.. నాలుగు ఇలా అనేక దశల్లో భూసేకరణ ఉంటుందన్నది ప్రభుత్వ వర్గాల అంచనా. రాజధాని అమరావతిలో నిర్మాణాలు పూర్తి కావడా నికి ఇంకా మూడేళ్ల సమయం ఉంది. ఈ మేడేళ్లలో ఇంకొన్ని వేల ఎకరాలను సేకరించి ప్రభుత్వం వద్ద ఉంచుకుంటే భవిష్యత్ ల్యాండ్ బ్యాంక్ గా ఉపయోగపడుతుం దని చంద్రబాబు అంచనా వేస్తున్నట్లు అధికారులే చెబుతున్నారు. అయితే అభివృద్ధి ఎక్కడ? అని ప్రశ్నిస్తున్న వారికి ఇప్పుడు సమాధానం చెప్పాల్సిన పనిలేదని, తన పని తాను చేసుకుపోయే పనిలోనే చంద్రబాబు ఉన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే భూసమీకరణ అని చెబుతున్నారు. మొత్తం మీద చంద్రబాబు ఆలోచన కరెక్టే అయినా వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రజాప్రతినిధులు విఫమయ్యారనే వారు కూడా ఉన్నారు.

# పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు

**విజయవాడ, డిసెంబర్ 5, పెన్ పవర్:**
ధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం, 2014లోని 5(2) సెక్షన్‌ను సవరించే ప్రతిపాదనకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఈ సవరణ బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదం తర్వాత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. పార్లమెంట్ ఆమోదం అనంతరం అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఈ ప్రక్రియ రెండు వారాల్లో పూర్తి కావచ్చని తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 5(2) సెక్షన్ ప్రకారం, హైదరాబాద్‌ను 10 సంవత్సరాలు రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా పేర్కొన్నారు. అయితే, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధాని పేరు ఎక్కడా పేర్కొనలేదు, కేవలం "రెసిడ్యువరీ ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్" అని మాత్రమే పేర్కొన్నారు. ఈ లోపం వల్ల రాజధాని విషయంలో చట్టపరమైన అస్పష్టత ఏర్పడింది. 2015లో టీడీపీ ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ప్రకటించినా, గెజిట్ నోటిఫికేషన్ జారీ కాలేదు. అసెంబ్లీలో అమరావతిని ప్రతిపక్ష నేతగా జగన్ కూడా ఆమోదించడంతో ఇక రాజధాని సమస్య ఉండదనుకున్నారు.కానీ 2019-2024 మధ్య జగన్ సీఎం అయ్యాక మూడు రాజధానుల విధానం తెరపైకి తెచ్చారు. అమరావతి ప్రాజెక్టును నిలిపివేశారు. దీనికి వ్యతిరేకంగా అమరావతి రైతులు తీవ్ర పోరాటం చేశారు. న్యాయపరంగా కూడా జగన్ ప్రయత్నాలు సాధ్యం కాలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అమరావతిని ఏకైక రాజధానిగా ప్రకటించడంతో, చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరింది. మే 8, 2025న ఏపీ కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అమరావతిని రాజధానిగా చట్టంలో చేర్చాలి అనే ప్రతిపాదన ఆమోదించారు. ఈ ప్రతిపాదనను కేంద్రానికి పంపారు. తాజా సమాచారం ప్రకారం, కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఈ సవరణకు ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు ప్రక్రియ వేగవంతం చేస్తున్నారు.కేబినెట్ సమావేశంలో ఆమోదం తర్వాత, సవరణ బిల్లును వింటర్ సెషన్‌లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. బిల్లు రెండు సభల్లో ఆమోదం పొందిన తర్వాత, అమరావతిని రాజధానిగా ప్రకటిస్తూ గెజిట్ విడుదల చేస్తారు. ఈ ప్రక్రియ రెండు వారాల్లో పూర్తి కావచ్చని అంచనా. అమరావతిలో రెండో విడత భూసమీకరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో అమరావతికి గెజిట్ వస్తే రైతులు మరితం ధైర్యంగా భూములు ఇచ్చే అవకాశం ఉంది.

**వైసీపీ స్టాండ్ ఏంటీ**

రాష్ట్ర విభజన చట్టంలోని పదేళ్లకు మించకుండా ఏపీ, తెలంగాణకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కొనసాగింది. ఆ గడువు ముగియడంతో తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతోంది. ఇప్పుడు విభజన చట్టాన్ని సవరిస్తే ఏపీకి కొత్త రాజధాని ఏర్పాటవుతుంది. అప్పుడు అమరావతి అన్‌స్టాపబుల్ అన్న ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. ఇక పార్లమెంట్‌లో ఎలాగూ ఎన్డీయే పక్షాలకే బలం ఉండటంతో విభజన బిల్లు పాస్ అవడం ఈజీ కానుంది.అయితే అమరావతి బిల్లు పార్లమెంట్‌కు వచ్చినప్పుడు వైసీపీ సభ్యులు మద్దతిస్తారా లేదా అన్నది కూడా ప్రజల్లో చర్చ పెట్టాలని చూస్తోందట కూటమి. భవిష్యత్‌లో మళ్లీ రాజధాని మార్పుపై ఎలాంటి నిర?యాలు జరగకుండా ఉండాలనే ఉద్దేశంతోనే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చట్ట సవరణకు శ్రీకారం చుట్టింది.విభజన చట్టంలోని సవరణ ముసాయిదాకు కేంద్ర న్యాయశాఖ ఇప్పటికే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ ముసాయిదాను ప్రధాని ఆధ్వర్యంలోని కేంద్ర క్యాబినెట్ ఆమోదించాల్సి ఉంది. కేంద్ర మంత్రివర్గం ఆమోదం తర్వాత, పార్లమెంట్ ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేస్తారు. పార్లమెంట్‌లో ఆమోదం పొందిన తర్వాత, రాష్ట్రపతి సంతకంతో అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటిస్తూ అధికారికంగా గెజిట్ రిలీజ్ కానుంది.అమరావతికి చట్టబద్ధత కల్పిస్తే..ప్రజల్లో ఉన్న అయోమయానికి చెక్ పెట్టడంతో పాటు ఇన్వెస్టర్లలో నమ్మకం కలగనుంది. డిసెంబర్‌లో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో అమరావతి బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఇదే జరిగితే అమరావతికి రాజముద్ర వేస్తూ..కొత్త ఏడాదిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

# యాషెస్ టెస్ట్ కాదు వన్డే: రెండో టెస్టులో రెచ్చిపోయి ఆడుతున్న ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న రెండో టెస్టులో ఫ్యాన్స్ కు ఫుల్ కిక్ లభిస్తోంది. ఎవరూ తగ్గేదే లేదన్నట్టుగా చెలరేగి ఆడుతున్నారు. ఆడుతుంది టెస్ట్ కాదు వన్డే అన్నట్టు ఒకరిని మించి మరొకరు దూకుడుగా ఆడుతున్నారు. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 5 రన్ రేట్ తో బ్యాటింగ్ చేసి ఆశ్చర్యానికి గురి చేస్తే సొంత గడ్డపై మేము కూడా తగ్గేదే లేదన్నట్టు ఆస్ట్రేలియా అంతకు మించి అగ్రెస్సివ్ గా బ్యాటింగ్ చేస్తూ ఫ్యాన్స్ కు ఫీస్ట్ అందించింది. తొలి రోజు ఇంగ్లాండ్ వేగంగా ఆడితే.. రెండో రోజు ఆసీస్ ఆధిపత్యాన్ని చూపించింది. బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో రెండో రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్ల నష్టానికి 378 పరుగులు చేసింది. క్రీజ్ లో అలెక్స్ క్యారీ (45), మైకేల్ నజీర్ (15) ఉన్నారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ లో ఆధిక్యంలో ఉన్నారు. చేతిలో నాలుగు వికెట్లు ఉండడంతో ఆసీస్ చేతిలోనే మ్యాచ్ ఉంది. ఇంగ్లాండ్ ను ఆలౌట్ చేసి రెండో రోజు తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ ఇన్నింగ్స్ ధాటిగా ఆరంభించింది. జేక్ వెదరాల్డ్, ట్రావిస్ హెడ్ తొలి వికెట్ కు 13 ఓవరాల్లోనే 77 పరుగులు జోడించారు. కాసేపాటికీ వీరిద్దరూ ఔటైనా లబుషేన్, స్మిత్ కలిసి ఇన్నింగ్స్ వేగం తగ్గకుండా చూశారు. ఓ వైపు వికెట్ కాపాడుకుంటూనే మరోవైపు దూకుడుగా ఆడారు.

వీరిద్దరి తర్వాత వచ్చిన గ్రీన్, క్యారీ కూడా 80 పైగా స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేయడం విశేషం. దీంతో రెండో రోజు ఆస్ట్రేలియా 73 ఓవరాల్లోనే 378 పరుగులు చేసింది. అంతకముందు తొలి రోజు ఇంగ్లాండ్ కూడా ఫాస్ట్ గా ఆడింది. ఓ వైపు వికెట్లు పడుతున్నా వచ్చినవారు వచ్చినట్టు బ్యాట్ ఝులిపించారు. జట్టులోని ప్రతి ఒక్కరూ 60 పైగా స్ట్రైక్ రేట్ తో పరుగులు రాబట్టారు. రూట్ (138) సెంచరీతో పాటు క్రాలీ (76) హాఫ్ సెంచరీ చేయడంతో ఇంగ్లాండ్ తమ తొలి ఇన్నింగ్స్ లో 334 పరుగులకు ఆలౌట్ అయ్యారు. 74 ఓవర్లలోనే ఇంగ్లాండ్ ఈ స్కోర్ కొట్టడం విశేషం. మిచెల్ స్టార్క్ కు 6 వికెట్లు దక్కాయి. ఇరు జట్ల జోరు చూస్తుంటే మ్యాచ్ ఐదో రోజుకు వెళ్లడం అనుమానంగానే కనిపిస్తోంది.

# ఎప్పుడు తగ్గాలో ఎప్పుడు వేగంగా ఆడాలో కేఎల్ రాహుల్‌కు తెలుసు: డేల్ స్టెయిన్

- అతను మూడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగితే కచ్చితంగా శతకాలు సాధిస్తాడని ధీమా
- కేఎల్ రాహుల్‌కు ఎప్పుడు ఎలా ఆడాలో బాగా తెలుసని ప్రశంస
- ప్రస్తుతం ఆడుతున్న స్థానాల్లో ఎలాంటి పాత్ర పోషించాలో కూడా తెలుసని వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా ఆటగాడు కేఎల్ రాహుల్‌కు ఎప్పుడు నెమ్మదిగా ఆడాలో, ఎప్పుడు వేగంగా ఆడాలో బాగా తెలుసని దక్షిణాఫ్రికా మాజీ ఫాస్ట్ బౌలర్ డేల్ స్టెయిన్ అన్నాడు. బ్యాటింగ్‌లో నిలకడ ప్రదర్శిస్తున్న అతడిపై ప్రశంసలు కురిపించాడు. కేఎల్ రాహుల్‌కు ఎలా ఆడాలో బాగా తెలుసని, ఒకవేళ అతను మూడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగితే కచ్చితంగా సెంచరీలు సాధించగలడని అభిప్రాయపడ్డాడు. అదే సమయంలో ప్రస్తుతం అతడు ఆడుతున్న స్థానాల్లో జట్టు కోసం తాను ఎలాంటి పాత్ర పోషించాలో కూడా తెలుసని పేర్కొన్నాడు. రెండు వన్డేలలో అతడు అర్ధ శతకాలు సాధించాడని స్టెయిన్ గుర్తుచేశాడు. ఎప్పుడు ఎలా ఆడాలనే విషయంపై అతడికి ఒక అవగాహన ఉందని తెలిపాడు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో ఇరు జట్లు చెరో మ్యాచ్‌లో విజయం సాధించాయి. తొలి వన్డేలో భారత్ విజయం సాధించగా, రెండో వన్డేలో దక్షిణాఫ్రికా గెలుపొందింది. దీంతో సిరీస్ 1-1తో సమంగా నిలిచింది. ఈ రెండు మ్యాచ్‌లలోనూ కేఎల్ రాహుల్ అర్ధ సెంచరీలతో రాణించాడు. మొదటి వన్డేలో 56 బంతుల్లో 60 పరుగులు, రెండో వన్డేలో 43 బంతుల్లో 66 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

# 2027 వన్డే వరల్డ్ కప్ టాప్-4 ఎవరో చెప్పిన అశ్విన్.. ఏకంగా కెప్టెన్‌నే పక్కన పెట్టాడు



**హైదరాబాద్ పెన్ పవర్:** 2027 వన్డే వరల్డ్ కప్ సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిధ్యమిస్తున్నాయి. 24 ఏళ్ళ తర్వాత సౌతాఫ్రికా తొలిసారి వన్డే వరల్డ్ కప్ కు ఆతిధ్యమివ్వనుంది. సౌతాఫ్రికాలోని మొత్తం ఎనిమిది నగరాల్లో 44 మ్యాచ్‌లు.. మరో 10 మ్యాచ్‌లకు జింబాబ్వే, నమీబియా ఆతిధ్యమిస్తాయిని సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు కన్ఫర్మ్ చేసింది. ఈ మెగా టోర్నీ కోసం టీమిండియా ఇప్పటి నుంచే ప్రణాళికలు ప్రారంభించింది. ఒకటి రెండు స్థానాలు తప్పితే దాదాపు ప్లేయింగ్ 11 ఖరారైంది. మరో రెండు ఏళ్ళ తర్వాత జరగబోయే ఈ వన్డే వరల్డ్ కప్ లో టీమిండియా టాప్-4 ఆటగాళ్లు ఎవరో అశ్విన్ తన ప్రిడిక్షన్ తెలిపాడు. అశ్విన్ మాట్లాడుతూ ఇలా అన్నాడు.. “ 2027 వరల్డ్ కప్ కు ఇండియా సౌతాఫ్రికా వెళ్తుంది. అప్పుడు శ్రేయాస్ అయ్యర్ జట్టులోకి తిరిగి వస్తాడు. అతడు చాలా క్వాలిటీ ప్లేయర్. నాలుగో స్థానంలో ఆడడానికి అర్హుడు. టాపార్డర్ లో రోహిత్, కోహ్లీతో పాటు రుతురాజ్ గైక్వాడ్ ఖచ్చితంగా ఉండాలి. ఓపెనర్లు ఎవరో నాకు తెలియదు. నా అభిప్రాయం ప్రకారం కోహ్లీ, రోహిత్ ఇన్నింగ్స్ ఆరంభించాలి. కోహ్లీ ఎందుకు ఇన్నింగ్స్ ఓపెన్ చేయకూడదు. టీ20 క్రికెట్ లో విరాట్ ఓపెనర్ గా మనం చూశాం. గైక్వాడ్ మూడో స్థానంలో.. శ్రేయాస్ అయ్యర్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయాలి”. అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. ఈ సందరరేగా గైక్వాడ్ బ్యాటింగ్ పై అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. “గైక్వాడ్ దగ్గర చాలా షాట్స్ ఉన్నాయి. అతనుపేస్ బౌలింగ్ బాగా ఆడతాడు. స్పిన్నర్లపై ఆధిపత్యం చూపిస్తాడు. చాలా తెలివిగా ఆడతాడు. వన్డేల్లో 4వ స్థానంలో బ్యాటింగ్ చేయడానికి అతను నిరూపించుకోవాల్సిన అవసరం లేదు. శ్రేయాస్ తిరిగి వచ్చినప్పుడు కూడా రుతురాజ్‌కు ప్లేయింగ్ 11 లో ఉండాలి. టీమిండియా తరపున భవిష్యత్ లో ఎక్కువ కాలం ఆడగలిగే ప్లేయర్లలో అతనొకడు”. అని ఈ దిగ్గజ స్పిన్నర్ చెప్పుకొచ్చాడు. 2027 వరల్డ్ కప్ లో అశ్విన్ టాప్-4లో ప్రస్తుత టీమిండియా వన్డే కెప్టెన్ శుభమాన్ గిల్ కు ఛాన్స్ ఇవ్వకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. 2027 వరల్డ్ కప్ లో ఈ సారి మొత్తం 14 జట్లకు ఐసీసీ అవకాశం కల్పించింది. ఈ మెగా టోర్నీ 2003 తరహాలో జరుగుతుందని స్పష్టం చేసింది. మొత్తం 14 జట్లు రెండు గ్రూప్ లుగా విభజించబడతాయి. గ్రూప్-ఏ లో ఏడు జట్లతో పాటు గ్రూప్-బి మరో ఏడు జట్లు లీగ్ మ్యాచ్ లు ఆడతాయి. రెండు గ్రూప్స్ లో టాప్-3 లో నిలిచిన సూపర్-6 కు అర్హత సాధిస్తాయి. సూపర్ సిక్స్ లో ఒక్కో టీం మిగిలిన జట్లతో ఒక్కో మ్యాచ్ చొప్పున మొత్తం 5 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. టాప్- 4లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్ కు అర్హత సాధిస్తాయి. ఇక సెమీ ఫైనల్ లో గెలిచిన జట్లు రెండు జట్లు టైటిల్ కోసం ఫైనల్లో తలపడతాయి.

# సౌత్ కు దొరికిన కొత్త అందం



టాలీవుడ్ లో హీరోయిన్ల కొరత ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది. కొత్త ముఖాలు వస్తుంటాయి, కానీ అందులో నిలదొక్కుకునే వారు చాలా తక్కువ. కేవలం గ్లామర్ ఉంటే సరిపోదు, దానికి తగ్గ నటన కూడా తోడవ్వాలి. ఇప్పుడు ఇండస్ట్రీలో సరిగ్గా ఇదే పాయింట్ మీద ఒక పేరు గట్టిగా వినిపిస్తోంది. ఆమె మరెవరో కాదు, భాగ్యశ్రీ బోర్సే. తక్కువ టైమ్ లోనే తనకంటూ ఒక స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంటూ దూసుకుపోతోంది.రీసెంట్ గా వచ్చిన ‘కాంత’, ‘ఆంధ్ర కింగ్ తాలూకా’ సినిమాలు ఆమె కెరీర్ గ్రాఫ్ ను ఒక్కసారిగా మార్చేశాయి. సాధారణంగా ముంబై నుంచి వచ్చిన హీరోయిన్లకు మన నేటివిటీ పట్టుకోవడం కష్టం. కానీ భాగ్యశ్రీ మాత్రం పక్కా తెలుగు పల్లెటూరి అమ్మాయిలా కనిపించడం ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. గ్లామర్ డాల్ గా మాత్రమే కాకుండా, ఎమోషనల్ సీన్స్ లోనూ ఆమె పండించిన హావభావాలు చూసి జనాలు ఫిదా అవుతున్నారు.కొత్తగా వచ్చిన వారికి స్టార్ హీరోల పక్కన నటించడం అంటే కొంచెం భయంగానే ఉంటుంది. పైగా రవితేజ, దుల్కర్ సల్మాన్, రామ్ పోతినేని లాంటి ఎనర్జిటిక్ స్టార్స్ పక్కన స్క్రీన్ షేర్ చేసుకోవడం అంత ఈజీ కాదు. కానీ భాగ్యశ్రీ మాత్రం వారి ఎనర్జీకి ఏమాత్రం తగ్గకుండా చాలా కాన్ఫిడెంట్ గా నటించింది. సీనియర్ హీరోల ప్రజెన్స్ ఉన్నా, తన పాత్ర వరకు న్యాయం చేస్తూ ప్రత్యేకంగా కనిపించడం ఆమెలోని ప్రతిభకు నిదర్శనం.తెలుగు తెరకు అందం, అభినయం కలబోసిన హీరోయిన్ల అవసరం ఎప్పుడూ ఉంది. గతంలో శ్రీదేవి, సౌందర్య, అనుష్క, సమంత లాంటి వారు ఆ స్థాయిని సెట్ చేశారు. ఈ మధ్య కాలంలో ఆ గ్యాప్ స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పుడు భాగ్యశ్రీ ఎంచుకుంటున్న పాత్రలు, ఆమె నటన చూస్తుంటే.. భవిష్యత్తులో ఆ లోటును భర్తీ చేసే సత్తా ఆమెకు ఉందనిపిస్తోంది. కేవలం పాటల కోసమే కాకుండా, పర్ఫార్మెన్స్ కు స్కోప్ ఉన్న పాత్రలే ఆమెను వెతుక్కుంటూ వస్తున్నాయి.సోషల్ మీడియాలో కూడా ఇప్పుడు ఈ బ్యూటీకి ఫాలోయింగ్ పెరిగింది. గత రెండు సినిమాల్లో ఆమె నటన చూసిన నెటిజన్లు, సౌత్ సినిమాకు దొరికిన కొత్త ఫేస్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. డిజిటల్ ప్లాట్ ఫామ్స్ లో ఆమె వీడియోలకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే, ఆడియెన్స్ ఆమెను ఎంతగా ఓన్ చేసుకున్నారో అర్థమవుతుంది.కెరీర్ ఆరంభంలోనే ఇలాంటి గుర్తింపు రావడం నిజంగా గ్రేట్. అయితే దీన్ని నిలబెట్టుకోవడంలోనే అసలైన సవాలు ఉంటుంది. ప్రస్తుతం ఆమె కథలను ఎంచుకుంటున్న విధానం చూస్తుంటే, లాంగ్ రన్ లో ఒక మంచి ఆర్టిస్ట్ గా మారుతుందనే నమ్మకం కలుగుతోంది. గ్లామర్, పర్ఫార్మెన్స్ రెండింటినీ బ్యాలెన్స్ చేసుకుంటూ వెళ్తే, రాబోయే రోజుల్లో టాలీవుడ్ లో భాగ్యశ్రీ హవా నడవడం ఖాయం.



తారా సుతారియా గోల్డెన్ అవర్ గ్లామర్‌లో అబ్బురపరిచింది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com